# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 09, డిసెంబర్ 2025 16 పేజీలు




## పంచాయతీ ఎన్నికల నిషా

మత్తులో జోగుతున్న గ్రామ యువత

పల్లెల్లో విచ్చలవిడిగా మద్యం పంపిణీ

ఓట్ల కోసం మద్యం ఎరా..?ఎన్నికలవేళ కల్తీ మద్యల పై జోరుగా చర్చ

పల్లెలో మద్యం పంచే వారి నివారించడానికి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి

బీర్పూర్ మండల ప్రజలు

2వ పేజీలో...




# ప్లాన్ లేని.. ప్లానింగ్

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** నగరం నిద్ర పోతున్న వేళ ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే ఏమో అనుకోవచ్చు కానీ... కళ్ళెదుట కబ్జా జరుగుతున్న సరే ఏం పట్టనట్టు ఉంటే వారిని బల్దియా ఉద్యోగి లేదా అధికారి అని పిలవచ్చమో అనే విమర్శలు లేకపోలేదు.దాదాపు నగరంలో ఎక్కడ చూసినా ఫుట్ పాత్ ఆక్రమణలు జరుగుతూనే ఉన్నా, తూతూ మాత్రంగా,అప్పుడొకటి ఇప్పుడొకటి అనే కంటి తుడుపు చర్యలు తప్ప శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచించే అధికారులు కార్పొరేషన్ లో కరువయ్యారా అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫుట్ పాత్ ఆక్రమణలతో కల కోల్పోతున్న నగరం, స్మార్ట్ సిటీ ఆక్రమణలు,అక్రమాలపై వార్త ప్రత్యేక కథనం...

### ఫుట్ పాత్ ఆక్రమణలు షరా “మామూలే“నా...!

స్మార్ట్ సిటీ లో భాగంగా కోట్లాది రూపాయల ఖర్చుతో నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు అందులో భాగంగా కార్పొరేషన్ వ్యాప్తంగా ఫుట్ పాత్ లు నిర్మించారు. అయితే మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిరక్ష్యమ్లా లేక వ్యాపారుల మామూళ్ల

2 లో..

ఫుట్ పాత్ మాయమైంది

ఆక్రమణలు

షరా“మామూలే“

నడక నరకమే

పట్టింపు లేని అధికారులు

సిటీ ఉంది... స్మార్ట్ ఏది3



రైస్ మిల్లర్ల యాజమాన్యం కుమ్మక్కు

రెండు కిలోలకు పైగా తరుగు తీసిన మళ్లీ క్వింటాల్ పైగా తరుగు తీస్తున్నారు

లబో..దిబో.. మంటున్న అన్నదాతలు

పట్టించుకోని అధికారులు

అన్నదాతకు న్యాయం చేయాలని

రైతుల వేదన

టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేసిన స్పందించని వైనం

# తరుగు పేరిట.. నిలువు దోపిడీ

### ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు

**చొప్పదండి ప్రభాతవార్త**

ప్రభుత్వం అన్నదాతలకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు ప్రారంభించిన ఆ కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలను నిలువు దోపిడి చేస్తున్నారని పలువు రైతులు ఆరోపిస్తున్నారు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న అన్నదాతలకు అడుగడుగున కష్టాలు, నష్టాలు అడ్డంకులు వస్తున్నాయి అన్నదాతలు విత్తనాలు కొనుగోలు చేస్తే నకిలీ విత్తనాలతో అన్నదాత మోసపోతున్న వైనాలు... నకిలీ పెస్టిసైడ్స్ తో మరో దోపిడి అన్నదాతకు తప్పడం లేదు పంట పండిస్తే రైతుకు గిట్టుబాటు ధర లేక అన్నదాత కొట్టుమిట్టాడుతున్నారు పండిన పంటకు తేమశాతం పేరుతో తరుగుతీస్తూ అన్నదాతల్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైస్ మిల్లల యాజమాన్యంతో కుమ్మక్కై

2 లో..



2 లో..

మావోయిస్టు కీలక నేత రాందేర్ మజ్జితో పాటు 12మంది కీలక నేతలు

# లొంగుబాటు

### రాందేర్‌పై మూడు కోట్ల రివార్డు.. ఆయుదాలు అప్పగింత

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఉత్తర భారతంలో జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రత బలగాలు 2024 జనవరి 1నుండి ఆపరేషన్ కగార్ (అంతిమ పోరాటం)లో భాగంగా దండకారణ్యాలను జల్లెడ పడుతుండడంతో మావోయిస్టు కేంద్ర బలగాలు, రాష్ట్ర పరిధిలో పనిచేస్తున్న బలగాలను భద్రత పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వారి కదలికలను డేఫూ కండ్లతో పసిగడుతూ, దళాలను భద్రత బలగాలు చుట్టుముట్టుతుండడంతో ఇప్పటికే జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు, పిఎల్జిఏ నాయకులు, వందల సంఖ్యలో

# ప్లాన్ లేని ప్లానింగ్..!

(మొదటి పేజీ తరువాయి..)

తెలియదు కానీ పొద్దస్తమానం రద్దీగా ఉండే ప్రాంతాల్లో అసలు ఫుట్ పాత్ లు ఉన్నాయా అనే విధంగా ఆక్రమణలు కొనసాగుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి.ఎవరైనా కంప్లీట్ చేస్తే మాత్రం కంటి తుడుపు చర్యలు అప్పటి మందం చేపడుతున్నట్లు సమాచారం. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అనే చందంగా ఫుట్ పాత్ ఆక్రమణలు కొనసాగుతున్నాయి.

**నడక నరకమే:**

సాక్షాత్తు కార్పొరేషన్ కార్యాలయం కొలువై ఉన్న ప్రాంతం చుట్టుపక్కలే ఫుట్ పాత్ ఆక్రమణలు అధికంగా ఉండడం గమనార్హం. పొద్దున లేస్తే చాలు పన్నులు కావాలి, బిల్లులు కావాలి అని నగరం మొత్తం తిరుగుతూ సామాన్య జనాన్ని ఇబ్బందులకు గురిచేసే అధికారులు,వారి కన్నుల ఎదుటె ఫుట్ పాత్ ఆక్రమణలు జరుగుతున్నా నోరెందుకు మెదపడం లేదని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. ఫుట్ పాత్ ఆక్రమణలు జరగడంతో రద్దీ ఉన్న ప్రాంతాల్లో నడవడానికి కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి కనపడుతుందనీ ప్రజలు చర్చించుకుంటున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నగర సుందరీకరణ కోసం చేసిన ఫుట్ పాత్ లు అక్కరకు రాకుండా పోవడంలో వ్యాపారుల స్వార్థం ఎంతుందో, అధికారుల నిర్లక్ష్యం కూడా అంతే ఉంటుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**కనబడని ఆక్రమణలు...?**

నగరంలోనీ వివిధ ప్రాంతాల్లో ఆక్రమణలు కొనసాగుతున్న ముఖ్యంగా వ్యాపార కేంద్రమైన కరీంనగర్ టవర్ సర్కిల్ ప్రాంతంలో నడవడానికి కూడా ఇబ్బందులు పడే స్థాయిలో ఫుట్ పాత్ ఆక్రమణలు కొనసాగుతున్నాయి. ఒకవైపు శాస్త్రి రోడ్, మరోవైపు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం పక్కన ఆక్రమణలు అత్యధిక స్థాయిలో ఉన్నట్లు సమాచారం. ఇవే కాకుండా మంకమ్మతోటలో సాక్షాత్తు ఓ మంత్రి కార్యాలయం దాటిన తర్వాత రెండో అత్యధిక స్థాయిలో ఫుట్ పాత్ ఆక్రమణలు ఉండడం గమనార్హం. ఇదేవిధంగా నగరవ్యాప్తంగా దాదాపు చాలా ప్రాంతాల్లో ఫుట్ పాత్ ఆక్రమణలు ఉండగా నగరపాలక సంస్థ ఏం చేస్తుందంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పొద్దున లేస్తే నగరమంతా తిరుగుతాం,అన్ని సరిగా ఉండేలా చూస్తాం అంటూ గొప్పలు చెప్పుకునే అధికార యంత్రాంగం వారు తిరిగే ప్రాంతాల్లో కళ్లకు గంతలు కట్టుకొని తిరుగుతు న్నారా అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అయితే ఆక్రమణలు తొలగిస్తామంటూ గత వారంలో మున్సిపల్ కమిషనర్ ప్రకటించడం, వెంటనే హడావిడిగా కార్పొరేషన్ అధికారులు సంబంధిత విభాగానికి చెందిన సిబ్బంది టవర్ సర్కిల్ తోపాటు శాస్త్రి రోడ్లలో ఆక్రమణలు తొలగించేందుకు నడుంబిగించినట్లు తెలుస్తోంది. మొదటిరోజు సజావుగా సాగిన ఆక్రమణల తొలగింపు తెల్లవారగానే పడకేక్కిందనే ఆరోపణలు ఉన్నాయి.దీని వెనుక జరిగిన మతలబు ఏంటనేది ఎవరికేరుక... ఎందుకు ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని అర్థంతరంగా నిలిపివేశారనే ప్రశ్న సామాన్య ప్రజల మెదళ్లను సైతం తొలిచేస్తుంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి నగర ప్రజల కష్టాలు తీరుస్తారో లేదో వేచి చూడాలి మరి....

# మావోయిస్టు కీలక నేత రాందేర్ మజ్జితో పాటు 12మంది కీలక నేతలు పోలీసుల ముందు లొంగుబాటు..

(మొదటి పేజీ తరువాయి..)

ఎదురుకాల్పుల్లో మృత్యువాత పడడంతో ఏడు రాష్ట్రాల పరిధిలో అతలాకుతలం అయిపోయిన కార్యకలాపాలు ఒక్కసారిగా అడుగంటి పోయాయి. దండకారణ్యంలో తలదాచుకునే పరిస్థితులు లేకపోవడంతో ఉద్యమాన్ని ముందు కు తీసుకుపోయే పరిస్థితులు కనుచూపుమేరలో కనిపించకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లొంగిపోయే మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస పథకాలకు చేరువైతున్న మావోయిస్టు నాయకులు ఇప్పటికే ఆయుదాలు దించి, పాలక ప్రభుత్వాల ముందు, పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు.

అందులో భాగంగానే సోమవారం రాత్రి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో మెంబర్గా ఉన్న కీలకనేత మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ఘడ్, సెంట్రల్ జోన్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్న కీలకనేత రాందేర్ మజ్జితో సహా 12మంది మావోయిస్టు నక్సల్స్ చత్తీస్ఘడ్ ఐజి సుందర్రాజన్ ముందు లొంగిపోయినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. లొంగిపోయిన వారిలో కైరగార్ రాజ్నంద్గావ్, రాందర్ తన సహచరులతో కలిసి లొంగిపోయారు. రాందర్ మజ్జి సిసిఎం, చందు హుసేండి డివిసిఎం, లలిత డివిసిఎం, జానకి డివిసిఎం, ప్రేమ్ డివిసిఎం, రాంసింగ్ దాదా ఎసిఎం, షుకేష్ పొట్టాం ఎసిఎం, లక్ష్మి పిఎం, షీలా పిఎం, సాగర్ పిఎం, కవిత పిఎం, యోగిత పిఎంలు చత్తీస్ఘడ్ పోలీసు అధికారుల ముందు ఆయుదాలతో లొంగిపోయారు. వీరి నుండి పోలీసులు మూడు ఎకె 47 గన్లు, రెండు ఎస్ఎల్ఆర్లు, ఒక కార్బాన్, రెండు త్రినాత్రి తుపాకులు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర కమిటీ సభ్యుడు రాందర్ మజ్జి గత ముప్పై సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీలో కింది స్థాయి నుండి అంచలంచెలుగా ఎదుగుతూ, మూడు రాష్ట్రాల పరిదిలో తన కార్యకలాపాలు కొనసాగించి, అనేక దాడుల్లో పాల్గొన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. రాందర్ మజ్జిపై మూడు రాష్ట్రాలలో ఒక్కొక్క రాష్ట్రంలో కోటి రూపాయల చొప్పున మూడు కోట్ల రూపాయలు అతనిపై ఉందని, ఆ సొమ్ము అతనికే అందజేస్తున్నట్లు పోలీస్ అదికారులు వెల్లడించారు. మిగత సభ్యులపై ఉన్న రివార్డులను వారికి అందజేస్తున్నట్లు అదికారులు వెల్లడించారు. ఈ 12మంది మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోవడంతో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్ఘడ్ ప్రాంతాలలో నక్సల్స్ ప్రాబల్యం పూర్తిగా తగ్గినట్లేనని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

**కీలక మావోయిస్టు మరో జంట.. జైలాల్, విమల లొంగుబాటు..**

చత్తీస్ఘడ్ రాష్ట్రంలో సీనియర్ కాంగ్రెస్ నేత సల్వా జుడుం సృష్టికర్త మహేంద్రకర్మను యాక్షన్ ప్లాన్లో తుదముట్టించిన మావోయిస్టు కీలకనేత జైలాల్, ఆయన సతీమణి విమలలు సోమవారం ఆంద్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతరామరాజు జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ముందు ఈ జంట లొంగిపోయినట్లు పోలీస్ అదికారులు వెల్లడించారు. మవోయిస్టు బావాజాలంతో పెరిగిన నిర్బంధంపై నిరాశం చెందిన ఇద్దరు మావోయిస్టులు దిరోడో విజ్జల్ అలియాస్ జైలాల్, ఎస్జడ్సిఎం, ఆయన భార్య మాద్వి గంగి అలియాస్ విమల అలియాస్ భీం డివిసిఎం అల్లూరి సీతరామరాజు పోలీసుల ముందు లొంగిపోయారు. జైలాల్ చత్తీస్ఘడ్ రాష్ట్రం ఎర్రబోరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గగనపల్లి పంచాయితీ బోడేగుబ్బల్ గ్రామానికి చెందినవాడు. గత నాలుగు దశాబ్దాలుగా జైలాల్ మావోయిస్టు పార్టీలో అంచలంచెలుగా పలు హోదాలలో పనిచేసినట్లు పోలీసులు వెల్లడిం చారు. పలు దాడులలో కీలకపాత్ర వహించిన జైలాల్ చత్తీస్ఘడ్ కుంట ప్రాంతం వరకు తన కార్యకలాపాలు కొనసాగించినట్లు వెల్లడించారు. ఆయన భార్య విమల 20 సంవత్సరాలుగా పార్టీలో పలు హోదాలలో వివిధ కార్యకలాపాలు పోషించినట్లు పోలీసులు పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు పోలీసులు వారిపై ఉన్న రివార్డులను అందజేసారు.

# పంచాయతీ ఎన్నికల నిషా..

**బీర్పూర్, ప్రభాతవార్త**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు తీవ్ర ఉత్కంఠ గా జరుగుతున్నాయి. గ్రామాల్లో ఇక్కడ చూసిన మద్యం ఏరులై పారుతుంది. ఓట్ల కోసం మద్యాన్ని ఎరగా చూపి యువత జీవితాలను చిందరవందర చేస్తున్న సర్పంచ్ పోటీలో నిలిచిన స్థానిక నాయకులు.

**మత్తులో జోగుతున్న గ్రామ యువత..**

గ్రామపంచాయతీ ఎన్నికలు ఏమో కానీ పల్లెల్లో యువకుల జీవితాలు పూర్తిగా నిషామయం అయిపోతున్నాయి. ఎక్కడ చూసినా ఏ గ్రామం చూసిన మద్యం పంపిణీ గురించి ప్రజలలో చర్చలే కనిపిస్తున్నాయి. ఎన్నికలకు నాలుగు రోజుల ముందే పల్లెల్లో ఇంత తీవ్రస్థాయిలో మద్యం పంపిణీ జరగడం అసలేంటో అని ఎన్నికల పేరుతో నిలుచున్న నాయకులు ఇంత విచ్చలవిడిగా మద్యం పంపిణీ చేస్తున్న వారు ఈ జనాన్ని ఏం ఉద్దరిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**మేజర్ గ్రామపంచాయతీలలో అంతేలేని మద్యం పంపిణీ**

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలలో తుంగూరు మొదటి స్థానంలో ఉంటుంది అలాంటి తుంగూరు గ్రామంలో సర్పంచ్ ఎన్నికల పోరు హోరాహోరీగా సాగుతుంది. ఈ పోరులో నిలబడటానికి తట్టుకోవడానికి నాయకులు విచ్చలవిడి మద్యం పంపిణీ మార్గంగా నడుస్తున్నారని, యూత్ సంఘాలను కుల సంఘాలను పిలిచి డబ్బులతో మద్యన్ని ఏరగవేసి తమ గుప్పిట్లో పెట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. పోటీ తీవ్రతరం కావడంతో ప్రలోభల పర్వం కూడా తీవ్రస్థాయిలో మొదలెట్టేసారని ప్రజలు తెలుపుతున్నారు.

**ఓట్ల కోసం మద్యం ఎరా..?ఎన్నికలవేళ కల్తీ మధ్యల పై జోరుగా చర్చ..**

ఎన్నికలవేళ ఈ రకంగా మద్యం పంపిణీ జరగడం పంచాయతీ ఎన్నికలలో మొదటిసారి అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎలాగో పోటీలో నిలవలేక పోతున్నామని గెలిచేందుకు అవకాశం లేని నాయకులు, డబ్బు మద్యం పంపినీ కార్యక్రమానికి తెరలపై యువకుల జీవితాలతో ఆటలాడుతున్నారు. ఎలక్షన్లలో పంపిణీ చేసిన మద్యాన్ని సేవించిన యువకులు ఇబ్బందికర పరిస్థితిలను ఎదుర్కొంటున్నట్టు వినికిడి. ఈ ఎన్నికలలో పంపిణీ చేసిన మద్యం తాగిన వారికి విపరీతంగా యూరిన్ మంటగా రావటం, వాంతులు, ఇతర సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు చర్చించుకుంటున్నారు. ఎప్పుడు మద్యం సేవించేవారు సాధారణంగా ఎన్నికలలో నాయకుల చేత ఇవ్వబడిన మద్యం సేవించిన తర్వాత ఈ లక్షణాలు కనబడుతున్నాయంటే ఎన్నికలవేళ ఏదైనా కల్తీ మద్యం గ్రామాలలో పంపిణీ చేస్తున్నారా ఏంటి అని చర్చించుకోవడం వినిపిస్తుంది. కల్తీ మద్యంతో ప్రాణాలు సైతం పోయే అవకాశాలు ఉంటాయి కావున నాయకులు ఇచ్చే కల్తీ మందుకు ఆశపడి సేవిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుగుతున్న పరిస్థితులు రావచ్చు.మద్యం పంచుతున్న పోటీదారులను గుర్తించి చర్యలు తీసుకోవాలి...పల్లెలో మద్యం పంచి ప్రలోభాలకు గురి చేస్తూనావారి నివారించడానికి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో మద్యం సేవించడం ఆరోగ్యానికి ప్రమాదం..ఎన్నికలవేళ గ్రామాలలో సర్పంచ్ పోటీదారులు ఓటర్లను ప్రోలోబలకు గురి చేయడం కోసం మద్యం పంపిణీ చర్యలు చేయడం సరైనది కాదని యువత తెలుపుతున్నారు. మద్యం పంపిణీ చేసేది అసలుదా నకిలీదా అసలు ఎలాంటి మద్యం ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు అనేదే ప్రశ్నగా కనిపిస్తుంది. ఎన్నికలకు ముందే పంచాయతీ ఎన్నికలకు పంపిణీ చేయడానికి కొందరు నాయకులు విపరీత మధ్యన్ని తీసుకొచ్చి స్టాక్ ఏర్పరచుకున్నారని అది ఎక్కడినుండి తెచ్చుకున్నారు అది ఎలాంటి మధ్యము ఎవరికి తెలియట్లేదు అని అది సేవించిన వారే ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా పంచాయతీ ఎన్నికలలో పోటీగా నిలిచి ప్రజలకు మంచి చేస్తామని హామీలు ఇస్తూ మేనిఫెస్టోలు ప్రకటిస్తూ పోటీలలో నిలిచిన నాయకులు ఈ విధంగా ప్రలోభాలకు గురి చేయడం మద్యం పంపిణీ చేయడం సరైన చర్య కాదని అలాంటి వారి పైన ఎలక్షన్ అధికారులు దృష్టి దాల్చి గ్రామాలలో ఇప్పటినుండే నాయకుల వద్ద తనిఖీలు చేపట్టి మధ్యాన్ని గుట్టుగా పంపిణీ చేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బీర్పూర్ మండలం ప్రజలు తుంగూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఓటర్ అన్న నీ ఓటును మద్యానికి అమ్ముకోకు నీ జీవితాన్ని నాశనం చేసుకోకు.. మండలంలో విపరీతమైన పోటీ ఉన్న గ్రామాలలో ప్రజలు యువత మద్యం పంపిణీ చేసేవారిని గుర్తించి అధికారులకు ఇన్ఫర్మేషన్ అందజేయాలని, ప్రజల జీవితాలను నాశనం చేయడానికి ప్రయత్నం చేసే నాయకులకు కఠిన బుద్ధి చెప్పాలని ఇలా మద్యం పంపిణీ చేస్తూ ఏ నాయకుని తరఫునైనా అతని అనుచరులు దొరుకిన అలాంటి వారిని పోటీకి అనర్హులుగా ప్రకటించి ఎన్నికలకు దూరం చేస్తే బాగుంటుందని ప్రజలు యువత తెలుపుతున్నారు. ఈమద్యం పంపిణీకి అడ్డుకట్ట వేయాలంటే మండలంలో అధికారులు నిరంతరం మేజర్ గ్రామాలలో ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు తో పాటు ప్రత్యేక బలగాలను ఇప్పటినుండి మేజర్ గ్రామాలైన తీవ్ర పోటీ ఉన్న తుంగూర్ లాంటి గ్రామాలలోకి పంపించి ఎక్కడికక్కడ మద్యం పంపిణీ ఆపకపోతే గ్రామాలలో యువత జీవితాలు ఎన్నికల నిషా లో ఆగం అయ్యే అవకాశం ఉందని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు.

# తరుగు పేరిట అన్నదాత నిలువు దోపిడి

(మొదటి పేజీ తరువాయి..)

నిలువు దోపిడి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తూ ఆవేదన చెందుతున్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఒక బస్తాకు 40 కిలోల వరి ధాన్యాన్ని నింపాల్సి ఉండగా 42 కిలోల 300 గ్రాములను నింపి ఆ బస్తాకు పరుగు పేరుతో రెండు కిలోల 300 గ్రాములు తీస్తున్నారు ఇది ఇలా ఉండగా కొందరు 40 కిలోల 300 గ్రాములను తూకం వేసి ఆ బస్తాలో 38 కిలోలకే తూకం జమ చేస్తున్నారు

ఒక లారీ బస్తాలు నిండడంతో సదరు లారీపై నాలుగు నుంచి ఐదు క్వింటాళ్ల తరుగును మళ్లీ తీస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు ఒక రైతు 300 గన్ని బ్యాగులను తీసుకొని 221 బస్తాలను నింపి 79 గన్ని బ్యాగులను రిటర్న్ ఇచ్చేశారు

ఆ రైతుకు 42 కిలోల 300 గ్రాములకు ఒక బ్యాగు తూకం వేసి 40 కిలోల చొప్పున లెక్క కట్టారు అనంతరం లారీ మిల్లుకు చేరిన తర్వాత మళ్లీ క్వింటల్ తరుగు వస్తుందని ఆ క్వింటల్ నువ్వు భరించాలని ఆ రైతు కు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తెలపడంతో ఆ రైతు లబోదిబోమంటూ కన్నీటి పర్యంతం అయ్యారు

టోల్ ఫ్రీ నంబర్ కు జరుగుతున్న మోసంపై ఫోన్ చేసిన ఎవరు స్పందించడం లేదని రైతు ఆవేదన చెందారు అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇదే తంతు జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తూ రైస్ మిల్లర్ యాజమాన్యంతో గుట్టు చప్పుడు కాకుండా భేర సారాలు చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు

అధికారులు ప్రభుత్వము స్పందించి తేమశాతం పేరుతో అన్నదాతను దోపిడీ చేయవద్దని రైతులు కోరుతున్నారు అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు

# ఓటర్లకు హద్దుకు మించి వాగ్దానాలు..

ప్ర లో భాలతో ఓటర్లను మచ్చిక
గ్రామాల లో జోరుగా మద్యం, విందులు
అభ్యర్థులు ఎవరి వ్యూహం వారిదే
గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని బాండ్ పేపర్లతో వాగ్దానాలు
అభ్యర్థుల వాగ్దానాలతో ఓటర్లలో అయోమయం
జిల్లాలో మొత్తం ఓటర్లు 607263 మంది
మొదటి విడత ఎన్నిక లలో ఓటర్లు 2,20, 147 మంది
మొదటి విడత ఎన్నికకు ఒకరోజు మాత్రమే ప్రచారం

**జగిత్యాల బ్యూరో(ప్రభాత వార్త:**స్థానిక సంస్థల ఎన్నికలలోసర్పంచి, వార్డు మెంబర్ పదవులకై కైపోటీ చేస్తున్న అభ్యర్థులు గ్రామాలలో ప్రచార హోరులో నిమగ్నమై కుల సంఘాలకు దావతులు బాండ్ పేపర్లతోపలు హామీలు ఇస్తూ తమ గెలుపే లక్ష ్యంగా అభ్యర్థులు వ్యూహాలు పన్నుతూ ఓటర్లను ఆకట్టుకోవడానికి సర్వవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.కాగా జగిత్యాల జిల్లాలో మూడు దఫాలుగా ఎన్నికలు నిర్వహిస్తుండగా మొదటి దఫా డిసెంబర్ 11న నిర్వహిస్తుండగా ప్రచారం మాత్రం ఒకరోజు సమయం ఉండడంతో అభ్యర్థులు వ్యూహాలు పన్నుతూ వారీ వారి గెలుపు కోసం ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి సర్వవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 20 మండలాలు ఉండగా సర్పంచ్ ఎన్నికలు మూడు దపాలుగా నిర్వహిస్తున్నారు. మొదటి విడతలో ఏడు మండలాలు రెండో విడతలో ఏడు మండలాలు మూడో విడుదల ఆరు మండలాలలో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాగా సర్పంచ్ ఎన్నికలు డిసెంబర్ 11 మొదటి విడతలో కోరుట్ల నియోజకవర్గం లోని కోరుట్ల మండల్ ఇబ్రహీంపట్నం, భీమారం మెట్పల్లి మల్లాపూర్, వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి కథలాపూర్ మండలాలలో ఎన్నికల నిర్వహించగా, రెండో విడత డిసెంబర్ 14న జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల మండల్ జగిత్యాల అర్బన్ రాయికల్ సారంగాపూర్ బీర్పూర్, చొప్పదండినియోజకవర్గం లోని మల్యాల, కోడిమ్యాల మండలాల్లో నిర్వహించ ఉన్నారు అలాగే మూడో విడత డిసెంబర్ 17న ధర్మపురి నియోజకవర్గంలోని ఆరు మండలాలు ధర్మపురి , బుగ్గారం,గొల్లపల్లి , వెల్కటూర్ ఎండపల్లి పెగడపల్లి మండలాల్లోని గ్రామాలలో ఎన్నికలు నిర్వహించనున్నారు. కాగా మొదటి విడత లో డిసెంబర్ 11న ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధం కాక మంగళవారంతో ప్రచారం ముజేనుంది కాగా మొదటి విడత లో 122 గ్రామపంచాయతీలు ఉండగా నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా 118 గ్రామపంచాయతీలలో ఎన్నికలు నిర్వహించనున్నారు. కాగా మొదటి విడతలో 220147 మంది ఓటర్లు ఉన్నారు. కాగా మొదటి విడతలో ఎన్నికల రెండు రోజులు సమయం ఉండడంతో సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులు వారి వారి గెలుపు కోసం ఒక రీ పై ఒకరు వ్యూహాలు పన్నుతూ గ్రామాలలో యువతకు కుల సంఘాలకు మహిళలకు వారికి అవసరమైన వాగ్దానాలు చేయడంతో పాటు యువతకు మద్యం పంపిణీ తో పాటు రాత్రి సమయాలలో విందులో మహిళలకు కూల్ డ్రింకులు అందజేయడంతో పాటు కుల సంఘాలకు భవనాలు కట్టిస్తామని స్మశాన వాటికలు సొంత ఖర్చులతో నిర్మిస్తామని వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఇలా అనేక రకాల వాగ్దానాలు చేయడంతో పాటు కొన్ని గ్రామాలలో బాండ్ పేపర్ పై రాసి సంతకాలు పెట్టి ఇస్తున్నారు తమ గెలుపే లక్ష ్యంగా హద్దుకు మించిన హామీలు ఇవ్వడంతో పాటు ఇల్లు భూములు కుదరపెట్టి డబ్బులు తెచ్చుకోవడం కొందరైతే వ్యవసాయ భూములు అమ్ముకోవడం మరికొందరు ఇతరుల వద్ద డబ్బులు అప్పుగా తెచ్చుకొని ప్రచారానికి ఖర్చు పెట్టడమే కాకుండా గెలిచినంక ఎంతో అభివృద్ధి చేస్తామని పలు వాగ్దానాలు చేస్తున్నారు. ఎన్నికల సమయం తక్కువగా ఉండడంతో సర్పంచ్ కి పోటీ చేసే అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లు ఇతర ప్రాంతాలలో హైదరాబాదు బెంగుళూరు ముంబాయి లో ఉద్యోగాల రిత్యా పోయిన ప్రతి ఒక్కరిని వీరి సొంత ఖర్చులతో తప్పించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. . కొన్ని గ్రామాలలో ఉప సర్పంచ్ పదవికాయి తీవ్ర పోటీ ఉండగా వార్డు నెంబరు తన గెలుపుతో పాటు ఇతర వార్డు మెంబర్లు గెలిపించుకొని ఉప సర్పంచ్ పదవి కైవసం చేసుకోవాలని ఎత్తుకుపోయే ఎత్తులు వేస్తున్నారు. కొన్ని గ్రామాలలో సర్పంచి పదవి మహిళ రిజర్వేషన్ కావడంతో ఉప సర్పంచ్ పదవి సాధించుకుంటే గ్రామంలో మాదే పెత్తనం సాగుతుందని కొందరు ఉప సర్పంచ్ పదవి పొందటానికి తహతహలాడుతున్నారు. కొందరు సర్పంచి అభ్యర్థులు వారి వద్ద డబ్బులు లేకపోయినా ఇతరుల వద్ద అప్పులు చేయడంతో పాటు భూములు ఇల్లు కుదబట్టి డబ్బులు అప్పుగా తీసుకొని ఓ టర్లకు ఖర్చులు పెడుతున్నట్లు సమాచారం . అభ్యర్థులు ప్రచారాలలో అనుబంధువులను వారి కులస్తులను ప్రచారాలలో పాల్గొనడంతో ఒక రోజు వారి వైపు ఇంకొకరోజు ఇంకొకరు వైపు ప్రచారాలలో పాల్గొని సహాయ సహకారాలు అందిస్తున్నారు. అభ్యర్థులు ఒక రూ పై ఒకరుఎత్తుకు పైఎత్తులు వేస్తూ పలు వ్యూహాలు పన్నుతూ ఓట్లు మాకు వేయాలని ఓటర్ల వద్ద హామీలు తీసుకుంటున్నారు ఓటర్లు మాత్రం ఎవరు వచ్చినా వారికే ఓటు వేస్తామని తెలుపడం తో చివరికి ఓటు ఎవరికి వేయాలోనని అయోమయంలో ఓటర్లు ఉండగా అభ్యర్థులు మాత్రం ఒక్కొక్క ఓటరు వద్దకు మూడు నుండి ఐదు సార్లు వెళ్లడం మాకే ఓటు వేయాలని అన్ని రకాలుగా అభ్యర్థిస్తూ న్నారు . అభ్యర్థులు ఒకరి కంటే ఒకరు ముందుకు సాగుతూ ప్రచారాలలో దు సుకుపోయి అనేక వాగ్దానం ఇవ్వడంతో పాటు ఎంతగానో ఖర్చు పెట్టినారు. అభ్యర్థులు మాత్రం ఎంతో ప్రచారాలతో పాటు అనేక వాగ్దానాలు చేసినప్పటికీ ఓటర్లు మాత్రం ఎవరికి ఓటు వేసి గెలిపిస్తారో వేసి చూడాల్సి

## నేరాలు-దారుణాలు

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఒకరికి 3 రోజుల జైలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 10 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు సోమవారం హాజరు పరిచినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్ రావు తెలిపారు. ఇందులో 9 మందికి రూ.18వేల జరిమానా విధించారని పేర్కొన్నారు. రెండవ సారి పట్టుబడిన ఒకరికి 3 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

### విధినిర్వహణలో గుండెపోటు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నఎర్రోజు దేవేందర్ (53) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ సోమవారం ఉదయం కరీంనగర్‌లోని గాంధీ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ విధులు నిర్వర్తించారు. డ్యూటీ ముగించుకుని ఇంటికి చేరుకున్న వెంటనే ఆయన ఒక్కసారిగా కుప్ప కూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. 1992లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరిన దేవేందర్, ఆ తర్వాత సివిల్ పోలీసు కానిస్టేబుల్‌గా కన్వర్షన్ పొంది, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్‌గా కొనసాగుతున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు తదితర పోలీసు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

## శ్రీ భక్త మార్కండేయ దేవాలయంకు విచ్చేసిన డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలో గత మూడు రోజులుగా కరీంనగర్ రోడ్డు లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న,శృంగేరి శారదాపీఠం,ఆస్థాన పండితులు, ప్రవచన నిధి,సనాతన ధర్మ సవ్యసాచి, డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, సోమవారం స్థానిక శ్రీ భక్త మార్కండేయ దేవాలయం కు విచ్చేసి ప్రత్యేక పూజలు జరిపి, భక్తులనుదేశించి అనుగ్రహ భాషణం చేశారు. ధర్మ పరిరక్షనే పరమావధిగా ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని, తమ పిల్లలను తప్పకుండా దేవాలయాలకు తీసుకురావాలని, మన దేశ ఔన్నత్యాన్ని కాపాడాలని, ఈ విషయంలో యువశక్తి ముందుకు రావాలని అన్నారు. సత్సంగం భజనలు, మహా హారతి, పంచహారతి, తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈనాటి కార్యక్రమం లో ఆలయ అధ్యక్షులు బోగంగాధర్(జీ ఆర్) ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, ఉపాధ్యక్షుడు భోగరాజు, జాయింట్ సెక్రెటరీ మానపురి మహేష్ , కోశాధికారి కొక్కుల ప్రభాకర్, మంచాల జమున , మ్యాన శబరి, సాంబారి కళావతి, వేముల శంకర్, కస్తూరి నరేష్, కొప్పు సందీప్,సత్సంగ్ నిర్వాహకులు ఆకుబత్తిని గౌరి శ్రీనివాస్, స్వరాజ్యలక్ష్మి ్మ, వాసం ఆంజనేయులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అందరి ఆరోగ్యమే మా ఆరోగ్యం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అందరి ఆరోగ్యమే మా ఆరోగ్యం అని ఆరోగ్యాలయ నిర్వాహకులు మ్యానపురి గోపి అన్నారు. జగిత్యాల పట్టణంలో స్థానిక అభయాంజనేయ దేవాలయ ఎదురు సందిలో ఏర్పాటు చేసిన ఆరోగ్యాలయం యందు సహజ సిద్ధమైన ఆర్గానిక్ కూరగాయల జ్యూస్ లు, తృణ ధాన్యాల టిఫిన్స్ తక్కువ ధరలో తయారుచేసి అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నిర్వాహకుడు గోపి దంపతులను కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత



గుండేటి రాజు అభినందించి సత్కరించటం జరిగింది. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి ఈ సేవలు కలవని వారు తెలిపారు.


CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ విశ్వనాథం లక్ష్మి నారాయణ, S/o. చక్రవర్తి అను నేను నా పేరు **రుద్రోజు లక్ష్మినారాయణ, S/o.** చక్రవర్తి గా మార్చుకొనుచున్నాను. చిరునామా 3-69, బందనకల్, ముస్తాబాద్, రాజన్నసిరిసిల్ల, తెలంగాణ-505404.

(Ro.No.33680)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# కరాటే పోటీల్లో గ్రీన్ వుడ్ విద్యార్థుల ప్రతిభ

**కోరుట్ల, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లాలోని పవన్ అకాడమీ శోతోకన్ వారి ఆధ్వర్యములో 2వ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025ను సోమవారం నిర్వహించారు. జరిగింది. ఈ పోటీల్లో 600 మంది తెలంగాణ క రాటే విద్యార్థులు పాల్గొనగా, కోరుట్ల పట్టణంలోని గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు పతకాలు సాధించారు. ఈ పోటీల్లో అఫీరా ఖానం(గోల్డ్ మెడల్), మహమ్మద్ అబూజర్(గోల్డ్ మెడల్), అబ్దుల్ ముక్సిత్ (గోల్డ్ మెడల్), మీర్జా తైమూర్ బేగ్(గోల్డ్ మెడల్), శైమా మెహ్రీన్ (సిల్వర్ మెడల్), బైరీ ప్రభాస్(సిల్వర్ మెడల్), ముస్కెల సుశ్రీత్ (బ్రాంజ్ మెడల్),అబ్దుల్ ఆది (సిల్వర్ మెడల్),ముస్ఫిర జైనాబ్(బ్రాంజ్ మెడల్), మీర్జా అర్హాన్ బేగ్(బ్రాంజ్ మెడల్), అయాన్ అబ్రార్ (బ్రాంజ్ మెడల్),మహమ్మద్ ఉజైఫా(బ్రాంజ్ మెడల్) పతకాలు కైవసం చేసుకున్నారు. వీరికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ లీ. సంజయ్ కుమార్, రచ్చ శ్రీను బాబు( బ్లాక్ బెల్ట్ 7



డాన్ , గిన్నీస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, లింగయ్య ( బ్లాక్ బెల్ట్ 6 డాన్), ఆర్గనైజర్ పవన్(బ్లాక్ బెల్ట్ 5 డాన్), గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్, జగిత్యాల జిల్లా డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ మోయిస్, ఆకాష్(బ్లాక్ బెల్ట్ 3 వ డాన్ తదితరులు అభినందించారు.

## ఘనంగా నూతన బ్రాండ్ ఆకాష్ టీవీ ప్రారంభం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



ఆకాష్ ఎంటర్ప్రైసెస్ నూతన బ్రాండ్ ఆకాష్ టీవీ ను ఫౌండర్ సంజయ్ భరత్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం కోరుట్లలోని ఝాన్సీ రోడ్ లో గల డివికే ఎంటర్ప్రైసెస్ యజమాని ద్యావనపల్లి విజయ్ కుమార్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డా. జి. ప్రభాకర్, డా. రాజేందర్, కే. సదానందం, జి. శంకర్, సంస్థ డైరెక్టర్ లు జి. శరత్ రెడ్డి, జి. చైతన్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఇందూరి నరేష్, గుంటుక సురేష్, గుంటుక ప్రసాద్, శ్రీరామ్ స్వామి, చెట్పల్లి లక్ష్మణ్, భైరి మహేష్, ఆశీర్వాదం, గొల్లపల్లి మహేష్, మిట్టపల్లి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మోచి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**
కోరుట్ల పట్టణంలోని మోచి సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం



జరిగింది. సంఘ నూతన అధ్యక్షునిగా ఓటరికారి లింగం, ఉపాధ్యక్షుడు కొండ్లేపు సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొండ్లేపు రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి రాచర్ల రవి కుమార్, సహాయ కార్యదర్శి రాచర్ల ప్రసాద్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి నారాయణ, ఆంజనేయులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు

## వీరాపూర్‌లో నీటి సమస్య విద్యుత్ సమస్యను పరిష్కరిచిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
వీరాపూర్ లో తాగునీటి సమస్య విద్యుత్ సమస్య పాటు అనేక సమస్యలు గతంలోని పరిష్కరించడం జరిగిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం వీరాపూర్ గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి గౌడ్ గారిని ఉప సర్పంచ్ దుంపల నర్సిరెడ్డి ని వార్డ్ మెంబర్స్ లావణ్య తొట్ల రెడ్డి సి హెచ్ అంజన్న ఎం నరేష్ మురళి మమత అమీర్ బి గార్లను సన్మానించారు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...వీరాపూర్ గ్రామానికి సంబంధించి దిండిగాల గంగు రామస్వామి వాస్తవంగా రామస్వామి గౌడ్ గతంలో సర్పంచిగా ఉన్నప్పుడే వీరాపూర్ గ్రామానికి సంబంధించి త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామానికి కావాల్సిన త్రాగునీటి సౌకర్యం కొరకు రాయికల్ రోడ్డుకు బాయి తవ్వించి నీటి సమస్యను పరిష్కరించారు



## విద్యార్థుల ప్రతిభను ప్రోత్సాహించాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రపందివ్యంగుల దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ దివ్యాంగులలో దాగివునా ప్రతిభను గుర్తించి తల్లిదండ్రులు వారికీ సరైన దిశా నిర్దేశం చేసినట్లుతే అన్ని రంగాల్లో ముందుటారని, భవిత సెంటర్ నందు చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. పి. జయకుమారి, ప్రత్యేకోపాధ్యాయులు. కె. రాజేశ్వరి. ఎం. శ్రీలత, స్పెషల్ ఎడ్యుకేటర్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్షణతోనే ఉత్పత్తి

నిరక్ష్యం ప్రమాదానికి దారి.

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**
రామగుండం, డిసెంబర్ 8:ఆర్జీ-1 ఏరియా జిడికే 1,3 ఇంక్లైన్‌లో సింగరేణి స్థాయి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తనిఖీ కన్వీనర్ (హెచ్ఆర్‌డీ) విజయ ప్రసాద్, జియం కార్యాలయం నుండి చంద్రశేఖర్, ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరై రక్షణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు.అతిథులు మాట్లాడుతూ!!రక్షణ పక్షోత్సవాలు ప్రతి సంవత్సరం మన పని విధానాన్ని పునఃసమీక్షించే అవకాశం అని పేర్కొన్నారు. చిన్న నిరక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని, గనిలో ప్రతి పనిని రక్షణ నిబంధనలను పాటిస్తూ చేయాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాలు రక్షణతోనేగాని సాధ్యమవవని తెలిపారు. రక్షణలో మంచి ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు.తర్వాత రక్షణ కమిటీ సభ్యులు జిడికే 1,3 ఇంక్లైన్ అండర్‌గ్రౌండ్ ప్రాంతానికి వెళ్లి రక్షణ చర్యలను పరిశీలించారు. కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. గనిలో రక్షణ మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలపై కమిటీ ప్రత్యేకంగా చర్చించింది.కార్యక్రమంలో సాయి ప్రసాద్ (ఏరియా రక్షణ అధికారి), ఏజెంట్ రమేష్, రవీందర్, డైరెక్టర్ ఓపి సభ్యులు, శివశంకర్, భూపాలపల్లి జియంఎస్ఓ, మహేందర్‌నాథ్ (పరిశోధన విభాగం), పోశమల్లు (పర్యావరణ విభాగం), అడినారాయణ్ (ఏరియా హాస్పిటల్), గని మేనేజర్ సుధీర్ జక్కుల్వార్, ఫిట్ కార్యదర్శి మానాల శ్రీనివాస్, యూనియన్ నాయకులు, అనేక మంది ఉద్యోగులు పాల్గొన్నారు






## కేరళ హై స్కూల్ విద్యార్థికి కరాటేలో గోల్డ్ మెడల్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



జగిత్యాలలో నిర్వహించిన రెండవ రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో స్పారింగ్ విభాగంలో కోరుట్ల పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కి చెందిన 9వ తరగతి విద్యార్థి అబ్దుల్ ముజిల్ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం లో లో నిలిచి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ. బారీ, ప్రిన్సిపల్ సెలెన్ బారీ అభినందిస్తూ సన్మానించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ గారు మాట్లాడుతూ కరాటే శిక్షణ అనేది నేటి రోజులలో చదువుకునే బాల బాలికల అందరికీ అవసరం అని ఆత్మరక్షణకే కాకుండా శారీరక శిక్షణకు కూడా కరాటే ఉపయోగపడుతుందని, కరాటే నేర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ హాది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాల్గవ రోజు కొనసాగిన శ్రీ విష్ణు మహా పురాణ ప్రవచనం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



సనాతన ధర్మ ప్రచార సమితి కోరుట్ల ఆధ్వర్యంలో అష్టాదశ పురాణ ప్రవచనాల పరంపరలో భాగంగా బ్రహ్మశ్రీ గరేపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శ్రీ విష్ణు మహా పురాణ ప్రవచనం నాలుగవ రోజు భక్తి, ఆత్మబోధ, ఆధ్యాత్మిక శాంతి నిండిన వాతావరణంలో కొనసాగింది. ఈ



సందర్భంగా గురువు జడభరతుని వృత్తాంతం, భక్త ప్రహ్లాద చరిత్ర, శ్రీ నరసింహ స్వామి ఆవిర్భావం గురించి కళ్ళకు కట్టినట్లు వివరించడంతో, హాజరైన సుమారు 600 మంది భక్తులు గాఢమైన భక్తి భావంతో శ్రవణం చేస్తూ, ఆధ్యాత్మిక ప్రసాదాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్,ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం,పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్,కన్వీనర్ మోటూరి రాజు, దొంతుల సుందర వరదరాజన్, కోటగిరి శైలజ, గుండేటి బృగుమహర్షి, చిదురాల నారాయణ, బచ్చు శ్రీనివాస్, మంచాల పద్మావతి, వొటారి చిన్నరాజన్న, అల్లాడి ప్రవీణ్, గంప శివకుమార్, రుద్ర సుధాకర్, కంటాల రవీందర్, కోటగిరి నారాయణ, మేడి లక్ష్మీకాంతం, బాశెట్టి కిషన్, ఎలిమి నరసింహ గుప్త, కొత్త వాసు, శక్కరి అశోక్, ఎనుగందుల శ్రీనివాస్, రాజేశ్వర్, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇవ్వాలి

**నిజాయితీగా సేవ చేసే వారికే ఓటు వేసి ఎన్నుకోండి**

**జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎజ్జ రాజయ్య**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఆలోచన విధానం గల వారికి ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇవ్వాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎజ్జ రాజయ్య పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 11, 14, 17 తేదీలలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో మద్యం, మాంసం, డబ్బులు ఆశజూపి, మాట వినని ఓటర్లను బెదిరింపులకు గురిచేసే వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణాలో జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో సేవాగుణం గల నిజాయితీపరులనే ప్రజలు ఎన్నుకోవాలని కోరారు. ఎలక్షన్ల విధానాన్ని నాశనం చేసిన రాజకీయ పార్టీల దిమ్మతిరిగే ఫలితాలను ఇచ్చేలా ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సేవాతత్పరత గల వారికి ఎన్హెచ్ఆర్సీ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి అడప బాపురెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇంజం సాంబశివరావు, జిల్లా సలహాదారు రాజేషం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీదేవి, రామగుండం పట్టణ అధ్యక్షులు నూనేటి రామక్రిష్ణ, జూలపల్లి మండల అధ్యక్షులు చిలుక రాజేషం, జిల్లా ఉపాధ్యక్షులు గొడిశెల నంబయ్య, సోషల్ మీడియా ఇంచార్జి అరుకాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్థిక స్వావలంబన సాధించాలి

**అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**





అమృత్ మిత్రలు గా పని చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వశక్తి మహిళలు ఆర్థిక స్థితి మెరుగు పర్చుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు . రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం అమృత్ మిత్రలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ నీటి నిర్వహణ లో స్వశక్తి మహిళలను భాగస్వాములను చేసి వారికి సాధికారత కల్పించడం లక్ష్యంగా అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ ( అమృత్ 2.ఓ ) కింద చేపట్టిన పథకం అమృత్ మిత్ర ఇన్షియేటివ్ అన్నారు. స్వశక్తి మహిళల్లో ఆసక్తి ఉన్న వారిని గుర్తించి నీటి నాణ్యత పరీక్ష, ఉద్యాన వనాల నిర్వహణ తదితర పనులు అప్పగించి పని గంటల ఆధారంగా వేతనం చెల్లించడం జరుగుతుందని అన్నారు . సాంకేతిక పరిజ్ఞానం అవసరం ఉన్న పైప్ లైన్ లీకేజీ వంటి పనుల్లోనూ అమృత్ మిత్రల సేవలు ఉపయోగించుకోవడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. సుమారు రూ 1.20 లక్షల విలువైన పనులు అమృత్ మిత్ర ల ద్వారా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. అమృత్ మిత్రలు నెలవారీ ఆదాయం పొందేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అమృత్ మిత్రలుగా సేవలందించడానికి సిద్ధంగా ఉన్న స్వశక్తి మహిళలను గుర్తించాలని మెప్మా సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాబాజ్, అసిస్టెంట్ ఇంజనీర్ తేజస్విని, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మోనిక, సి ఓ లు , ఆర్ పి లు , అమృత్ మిత్రలు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సవాలకు ప్రజా మద్దతు

**ఇంటింటికీ చేరాలన్న పిలుపు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రామగుండం నగరంలోని అన్ని డివిజన్లలో సిపిఐ పోటీ చేస్తుందని జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తెలిపారు. సోమవారం భాస్కరరావు భవన్‌లో జరిగిన సిపిఐ నగర సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో సిపిఐ ఆవిర్భవించి వందేళ్ల పూర్తయిన సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరగనున్న మహాసభను విజయవంతం చేయాలని, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున క్యాడర్ హాజరుకావాలని సదానందం పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలకు 42 దేశాల కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరవుతున్నారని, ప్రపంచవ్యాప్తంగా వామపక్ష ఉద్యమాలు బలోపేతం అవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకమై ప్రజా సమస్యల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. తాళ్లపెల్లి మల్లయ్యతో పాటు రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కె. కనకరాజ్, యూనియన్ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా 15 మంది కొత్త నగర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఓదెమ్మ, మాటేటి శంకర్, తోడుపునూరి రమేష్ కుమార్, రమశనిగరపు చంద్రశేఖర్, మార్కాపురి సూర్య, రేణుకుంట్ల ప్రీతం తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిడికే-5 ఓసిలో 56వ రక్షణ పక్షోత్సవాలు ప్రారంభం

**రక్తం కాదు.. రక్షణతో కూడిన బొగ్గే లక్ష్యం**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

ఆర్జీ-1 ఏరియా జిడికే-5 ఓసిలో సింగరేణి స్థాయి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తనిఖీ కన్వీనర్, ఎస్టేట్ కార్పొరేట్ ప్రధాన అధికారి లక్ష్మీపతి, ఆర్జీ-1 ప్రధాన అధికారి లలిత్ కుమార్, ఆర్జీ రీజియన్ రక్షణ జియం మధుసూదన్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వీరు రక్షణ జెండాను ఆవిష్కరించగా, ఉద్యోగులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు.అతిథులు మాట్లాడుతూ ఈ రక్షణ పక్షోత్సవాలు ప్రతి సంవత్సరం మనం చేసిన పనిని పునఃసమీక్షించుకునే అవకాశమని పేర్కొన్నారు. రక్షణను వ్యక్తిగత బాధ్యతగా భావించి ఎస్ ఎం పి లను కచ్చితంగా అమలు చేస్తూ పనిచేయాలని పిలుపునిచ్చారు. వర్క్‌మెన్ తనిఖీ బృందాలు, పిట్ రక్షణ కమిటీలు సమర్థవంతంగా పనిచేస్తూ రక్షణ ప్రమాణాలను మరింత బలపర్చాలని సూచించారు.రక్తంతో కూడిన బొగ్గు కాదు.. రక్షణతో కూడిన బొగ్గే మనకు కావాలి. ప్రతి ఉద్యోగి జీరో ప్రమాదాల కోసం కృషి చేయాలి.. అని స్పష్టంగా తెలిపారు.కార్యక్రమంలో రక్షణ పక్షోత్సవాల కన్వీనర్ లక్ష్మీపతి, రీజియన్ రక్షణ జియం మధుసూదన్, కార్పొరేట్ కమిటీ సభ్యులు, ఎన్విరాన్మెంట్ విభాగం బొల్లం శ్రీనివాస్, సోలార్ విభాగం విజయ ప్రసాద్, ఏరియా సర్వే అధికారి లక్ష్మి రాజు, ఎన్విరాన్మెంట్ అధికారి తిరుపతి, ఏరియా హాస్పిటల్ పద్మ, ప్రాజెక్టు అధికారి రమేష్, స్థాత్యుత్తర మేనేజర్ రమేష్ బాబు, మేనేజర్ అనిల్ గబలే, కార్మిక సంఘాల ప్రతినిధులు పొనుగోటి శ్రీనివాస్ రావు, అరెల్లి పోషం, పిట్ ప్రతినిధులు రమేష్, ప్రభుదాస్ సహా అనేక మంది ఉద్యోగులు పాల్గొన్నారు.



# విలోచవరంలో విజయ బావుట ఎగురవేయనున్న విజయలక్ష్మి

**మంథని రూరల్ ప్రభాతవార్త;**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని విలోచవరం గ్రామంలో విజయ బావుట ఎగుర వేయడానికి కొండ విజయలక్ష్మి సిద్ధంగా ఉన్నారు. కొండా విజయలక్ష్మి 2001లో సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామానికి మంథని నుండి విద్యుత్ స్తంభాల ఏర్పాటు తో పాటు మంచినీటి సౌకర్యం గోదావరి తీరం నుండి ఏర్పాటుచేసిన విషయాన్ని గ్రామ ప్రజలు మరిచి పోలేక పోతున్నారు. విజయలక్ష్మి భర్త కొండా శంకర్ మంథని ఎంపీపీగా ఉన్న గత ఐదు సంవత్సరాల సమయంలో విలోచవరం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు. ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు బలపరిచిన అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న విజయలక్ష్మి కి గ్రామంలోని అన్ని వర్గాల వారు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ ప్రజల మద్దతుతో తాను రెండవసారి సర్పంచ్ గా బరిలో ఉన్నానని మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలందరూ తనకు అండగా ఉండి ఉంగరం గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

# బిట్టుపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థికి జన నీరజనం

**మంథని రూరల్ ప్రభాతవార్త;**



గ్రామపంచాయ ఎన్నికల్లో భాగంగా మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది పోగుల లావణ్య మహేందర్ కు ప్రచారానికి జన నిరాజనం పలుకుతున్నారు. సోమవారం ఇతర అభ్యర్థుల కన్నా వీరి ప్రచారంలో అగ్ర భాగంలో మహిళలు ఉండడం విశేషం అన్ని కుల సంఘాలు పోగుల లావణ్య మహేందర్ కు బ్రహ్మరథం పడుతున్నారు. ఆదివారం రాత్రి చేసిన ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓట్లను అడిగారు గ్రామస్తులు స్వయంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని డిసిపి భూక్యా రాంరెడ్డి అన్నారు. సోమవారం పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఏసిపి గజ్జి కృష్ణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎన్నికల వేళ ప్రత్యేక నిఘా ఉండాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్ వ్యవస్థ అలెర్ట్‌గా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వద్దన్నారు. రాత్రి వేళల్లో ఖచ్చితంగా పెట్రోలింగ్ చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ జరుగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో నిఘా ఉంచాలన్నారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వారి వెంట పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ఎస్ఐ బుద్దె మల్లేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**-జెడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి**

**మెట్ పల్లి(మల్లాపూర్),ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా,సమర్థవంతంగా నిర్వహించాలని,ఎన్నికల ప్రక్రియ గూర్చి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జెడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి ఆద్వర్యంలో ఎన్నికల ఆర్వోలకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని,పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే సంబంధిత అధికారులకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు,గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసీల్దార్ ను సంప్రదించాలని తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి చిన్న అంశాన్ని,అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని,ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో ఆర్ఓ లు బయటకు వెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఈవో పి.నరేష్, ఎంపిడివో శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

**-బార్ కౌన్సిల్ అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్**

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:**



న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులలో ఉండి కృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలు వెంకట రాజ్ కుమార్ అన్నారు. సోమవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన ఆయన రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా న్యాయవాదులను కోరారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ, సంక్షేమ నిధి ద్వారా న్యాయవాదులకు ఇప్పుడు ఇస్తున్న డెత్ బెనిఫిట్ ను రూ.లు 10 లక్షల నుండి 20 లక్షలకు పెంపుదలకు కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందుకు, హెల్త్ కార్డు లేని వారికీ మరియు నూతన న్యాయ వాదులకు కొత్త కార్డు లు ఇచ్చుటకు మరియు 5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూనియర్ న్యాయవాదులకు స్టయిఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైదరాబాద్ లో తగిన వసతులతో శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లాల పరిధిలో 41 సిఆర్పిసి వలన న్యాయవాధులకు ఆర్థికంగా నష్టం ఉన్నందువలన దాని దాని సవరణ కొరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తానాని తెలుపుతూ బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికవుటకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, జాయింట్ సెక్రటరీ గజేల్లి రాందాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, బద్దం లక్ష్మారెడ్డి, ఏలేటి రాంరెడ్డి, కోటగిరి వెంకట స్వామి, కట్టా నర్సాగౌడ్, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, వాల్గాట్ మహేష్, సామ అనిరుద్, మాలేపు సంధ్యా రాణి, లోకిని హరి చందన తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వామివారి ఘనంగా ఆరట్టు మహోత్సవం

**ఆధ్యాత్మిక మహోత్సవానికి వేలాది భక్తుల హాజరు**

**మెట్‌పల్లి కల్చరల్,ప్రభాత వార్త:**





మెట్‌పల్లి పట్టణంలో సోమవారం రోజున భక్తి పరవశంతో నిండిపోయింది. స్థానిక అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఆరట్టు మహోత్సవం ఆధ్యాత్మిక వైభవంతో సాగింది. ప్రతి సంవత్సరం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగే ఈ కార్యక్రమం, పట్టణంలోని భక్తులకు మాత్రమే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతుంది.పంచామృతాభిషేకాలతో ప్రారంభమైన ఆరట్టుఉదయం చెన్నకేశవ స్వామి ఆలయం ముందరగల పుష్కరిణి (కోనేటి)లో అయ్యప్ప స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆరట్టు కార్యక్రమం శోభాయమానం అయింది. గూడెం గురుస్వామి చక్రవర్తులు పురుషోత్తమచారి వేదోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.పూజా అనంతరం జరిగిన చక్రస్థాన మహోత్సవం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వామివారి దివ్యతను ప్రతిబింబించే ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన భక్తులు భక్తిపారవశ్యంతో నిండిపోయారు.ఆధ్యాత్మిక ఊరేగింపు భక్తిని రెట్టింపు చేసిన కళా విశిష్టతలుఅయ్యప్ప స్వామి ఆలయం నుండి చెన్నకేశవ ఆలయం వరకు సాగిన స్వామివారి ఊరేగింపు ఈ మహోత్సవానికి ప్రధాన ఆకర్షణ. కేరళ సంప్రదాయాన్ని ప్రతిబింబించే వాయిద్యాలు, కళాబృందాల ప్రత్యేక కోలాటాలు, భక్తి గేయాలు, భజనలుఇవన్నీ కలిసి పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపాయి.మహిళలు, యువకులు, అయ్యప్ప మాలధారులు, స్థానిక భక్తులు భారీగా పాల్గొని ఊరేగింపును శోభాయ మానం చేశారు. ప్రజాప్రతినిధుల పాల్గొనడం కార్యక్రమానికి మరింత శోఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ శాశ్వత అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు,ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. వారి పాల్గొనడం భక్తుల్లో ఉత్సాహం రెట్టింపు చేసింది...భక్తి పరవశంతో ముగిసిన ఆరట్టుసాంప్రదాయ శైలిలో నిర్వహించిన ఈ ఆరట్టు మహోత్సవం భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మికతను నింపింది. పూజలు, ఊరేగింపులు, కళా కార్యక్రమాలుయావత్తూ కలిసి మెట్పల్లి పట్టణాన్ని ఈరోజు ఒక పవిత్ర క్షేత్రంగా మార్చాయి.అలాగే కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు, మంత్రి అంజయ్య అయ్యప్ప దేవాలయ కార్యనిర్వాహక అధ్యక్షుడు గంగుల వివేక్ గురు స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకత్ భరత్, మెట్పల్లి పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్. దేవాలయ ప్రధాన కార్యదర్శి ఉజ్జగిరి శ్రీనివాస్. కోశాధికారి బండారి మారుతి.ఆలయ కార్యవర్గ సభ్యులు చేపూరి రాము, చిలమంతులశివ, చెట్లపెల్లి దేవేందర్ గౌడ్.సింగిల్ విండో చైర్మన్ కోమిరెడ్డి తిరుపతిరెడ్డి, మణిదీప్ గౌడ్ లక్ష్మణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, బాసెట్టి హరీష్, జిందం శ్రీనివాస్, జెట్టి లక్ష్మణ్, తోట ప్రసాద్.భక్తులు మహిళలు. అయ్యప్ప దీక్ష దారులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## బద్ధి పోచమ్మ ఆలయం రాజగోపురాల మార్కింగ్ పనులు ప్రారంభం

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయం రాజగోపురాల మార్కింగ్ పనులను సోమవారం నిర్వహించారు. దేవదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుంచి ప్రత్యేక బృందం సోమవారం వేములవాడకు వచ్చింది. ఈ సందర్భంగా స్థపతి వల్లి నాయగం, ఈఈఎస్ ఈ.దుర్గాప్రసాద్, వేములవాడ ఆలయ ఈఓ ఎల్.రమాదేవి మార్కింగ్ పనులను ప్రారంభించారు. అనంతరం పోచమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజగోపు నిర్మాణానికి సంబంధించి మార్కింగ్, నిర్మాణ పద్ధతులు, విస్తీర్ణం, శిల్ప కళా ప్రమాణాల పరిశీలన వంటి అంశాలను అధికారులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ అకస్మిక తనిఖీలు

**విధుల్లో ఎలాంటి అలసత్వం ఉంటే**

**సహించం : పెద్దపల్లి జిల్లా కలెక్టర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**





రెండవ విడత పంచాయతి ఎన్నికల పోలింగ్ నేపథ్య లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఆకస్మిక పర్యటన చేపట్టారు. అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాలను ఒక్కొక్కటిగా పరిశీలించిన కలెక్టర్, ఎన్నికల ఏర్పాట్లను మరింత వేగంగా, కట్టుదిట్టంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.పాలకుర్తిలో ఏర్పాటు చేసిన రిక్రియేషన్ క్లబ్‌ను సందర్శించిన కలెక్టర్, డిసెంబర్ 9న జరిగే పోలింగ్ సిబ్బంది శిక్షణను నిరక్ష ్యం లేకుండా నిర్వహించాలని స్పష్టం చేశారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.పోలింగ్ డ్యూటీ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించే సమయంలో ఫారం-14, డ్యూటీ ఆర్డర్ తప్పనిసరిగా వెంట ఉండాలని చెప్పారు. రెండవ విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 9న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలని ఆదేశించారు.బ్యాలెట్ పత్రాల ముద్రణ, పంపిణీ ప్రక్రియ నిబంధనలు ఎంత కఠినంగా చెబుతున్నాయో, అమలు కూడా అంతే ఖచ్చితంగా ఉండాలని కలెక్టర్ హితవు పలికారు.

## అధికారం పోయిన బిఆర్ఎస్ కు అహంకారం తగ్గలే

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అధికారం పోయిన బిఆర్ఎస్ పార్టీకి అహంకారం తగ్గలేదని మూటలు పట్టుకొని సంఘాలకు ఎరవేసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసం వస్తున్నారని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ అధ్యక్షత సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీఖానాలో మండల స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు పార్టీ పరమైన ఎన్నికలు కావని, సిద్ధాంతపరమైన ఎన్నికలన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వం అని అన్నారు. మాట తప్పకుండ, మడమ తిప్పకుండ కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని పథకాల్లో స్కాములే అని ఎద్దేవా చేశారు. కాలేశ్వరం 11వ ప్యాకేజీ ద్వారా సిద్దిపేటకు నీళ్ల తీసుకెళ్తే, నేటి వరకు తొమ్మిదో ప్యాకేజీ పనులు పూర్తి చేయని దద్దమ్మ కేటీఆర్ అని మండిపడ్డారు. అవినీతి సొమ్మును మూట కట్టుకొని వస్తున్నారు వాటిని చూసి ఓటర్లు మురిసి



పోవద్దని సూచించారు. మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించి అభ్యర్థుల గెలుపుకు కృషిచేసి విజయం సాధించాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో మనం మనమే పోటీ చేసుకొని మూడో వ్యక్తి కి లాభం చేకూర్చవద్దని, ఒక్కరే పోటీలో ఉండాలని కోరారు. రెండేళ్ల కాలంలో ప్రభుత్వము ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యమాలు చేపట్టి అవినీతి కి తావులేకుండా పారదర్శకంగా పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఓట్ల కోసం నోట్ల కట్టలు తీసుకొని బిఆర్ఎస్ నాయకులు సంఘాల వారిని కలుస్తున్నారని వారి మాయ మాటలు విని మోసపోవద్దు అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి వర్ల హన్మాండ్లు, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి. పర్శరాములు రాజు గౌడ్, స్వామీ, రాంచంద్రం రెడ్డి, సుర్రత్ లతోపాటు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.




## బాల్య మిత్రుల ఔదార్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల్లో గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కూడెల్లి ప్రవీణ్ చంద్రనీలకు బాల్య మిత్రులు సోమవారము ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యాన్ని చాటారు. ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వెళ్తున్న వారికి ఆర్థిక ఇబ్బందులు ఉండదంతో బాల్యంలో చదువుకున్న ప్రవీణ్ స్నేహితులు వారికి ఆర్థిక సాయం చెక్కు రూపంలో అందించారు. బాల్యమిత్రులు మహమ్మద్ హమీద్ రూ.10 వేలు, అజ్మీర భాస్కర్ రూ. 5 వేలు సహాయం అందజేశారు. కార్యక్రమంలో ముత్యాల దేవరెడ్డి, ఆశయ గారి చంద్రశేఖర్ గౌడ్, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుల తారుమారు పై ఆరోపణలు అర్ధరహితం

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థుల గుర్తుల కేటాయింపులో జరిగిన తారుమారుపై చేసిన ఆరోపణలు అర్థరహితమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్ అన్నారు.గుర్తుల కేటాయింపులో అవకతవకలు జరిగాయని జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడం వల్లే ఈ గందరగోళం నెలకొందని అన్నారు.కొందరు బీఆర్ఎస్ నాయకులు,సర్పంచ్ అభ్యర్థి అంకారపు రవీందర్ చేసిన విమర్శలు సరికాదని అన్నారు.గత ఐదు పర్యాయాలు సర్పంచ్‌గా పోటీ చేసినప్పుడల్లా ఎలాంటి గుర్తులు కేటాయించబడాయో, ఇప్పుడు కూడా అలాగే కేటాయించారని ఆరోపణలు పూర్తిగా ఆధారరహితం అని అన్నారు.గతంలో టెక్నికల్ సమస్యలు వచ్చినప్పుడు ఇంటి పేరులోని అక్షరాలను బట్టి గుర్తులను కేటాయించడం సాధారణ పద్ధతేనని గుర్తు చేశారు.అధికార దాహానికి తంగళ్ళపల్లి ప్రజలు బలి కావాల్సిన అవసరం లేదు అని విమర్శించారు.కాంగ్రెస్ నాయకుల మీద కేసులు ఉన్నాయని విమర్శించే



వారు ముందుగా తమపై ఉన్న అక్రమ ఇసుక దందా, భూకబ్జాల కేసులను చూసుకోవాలని సవాలు విసిరారు. డబ్బుతో కాదు, ప్రేమతోనే ప్రజల మనసులు గెలుచుకోవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.గత పాలకులతో విసిగి వేసారిన తంగళ్ళపల్లి జనం మార్పు కోసం కొత్త సర్పంచ్‌ను ఎన్నుకునేందుకు ముందుకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈనెల 14న జరగనున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీనియర్ నాయకుడు మోర లక్ష్మీ ర్రాజం ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించిన జిల్లా వ్యయ పరిశీలకులు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 08,ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాలను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ ముక్క గొంతులో ఇరుక్కొని ఆటో డ్రైవర్ మృతి.

.ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 8,ప్రభాతవార్త

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పాటి సురేందర్ చికెన్ ముక్క గొంతులో ఇరుక్కొని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పాటి సురేందర్ (42) ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఆదివారం కావడంతో ఇంట్లో చికెన్ తెచ్చుకున్నారు. రాత్రి చికెన్ తింటుండగా ముక్క గొంతులో ఇరుక్కు పోయింది. దమ్ము తీసుకోలేక మృతి చెందాడు. మృతుడికి భార్య కవిత కూతుర్లు రుచిత, శిరీష వున్నారు

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించాలని సూచించారు.అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## మానేరు వాగులో దూకి వ్యక్తి ఆత్మహత్య.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మానేరు వంతెన పై నుండి వాగులో దూకి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మానేరు వంతెన పై ద్విచక్ర వాహనాన్ని నిలిపి వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:


శాంతియుత వాతావరణంలో నిబంధనలకు లోబడి ప్రచారం నిర్వహించుకోవాలని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలిసి కవాత్ నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. కవాతులో సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి, స్థానిక ఎస్సై అనిల్ కుమార్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఫ్లాగ్ మార్చ్:

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 8, ప్రభాత వార్త ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి వెంకటాపూర్ గ్రామాలలో సోమవారం ఎస్ఐ రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్ గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్, ఆర్ఎస్ఐ కిరణ్ లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## క్రీడాకారునికి మాజీ సర్పంచ్ చేయూత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన రామంచ నర్సయ్య వజ్రవ్వ ల కుమారుడు రామంచ సుశాంత్ అనే క్రికెట్ క్రీడా కారునికి గ్రామ మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ 5వేల ఆర్థిక సాయమందించారు.అండర్ 14 క్రికెట్ రాష్ట్ర స్థాయిలో ఎంపికైన సుశాంత్ భద్రాచలములోమంచి ప్రతిభకనబరుస్తున్నందున రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మీసరగండ్ల అనిల్ కుమార్,కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి,మాతిరెడ్డి జనార్దన్ రెడ్డి,గొల్లపల్లి మల్లేశం,కరికె విజయ్ తది తరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లపై కీలక సూచనలు

## కొడిమ్యాల పీఓ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సోమవారం కొడిమ్యాల పీఓ శిక్షణా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్, కౌంటింగ్ మరియు ఇతర ఎన్నికల నిర్వహణలకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న పోలింగ్ అధికారులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి, పోలింగ్ నిబంధనలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వోటర్ సహాయక కేంద్రాల నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. అదేవిధంగా ఆర్డీఓ, పీఓలు ఎన్నికల నిర్వహణలో ఎదుర్కొనే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, వాటికి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, పౌరులతో మర్యాదతో వ్యవహరించడం వంటి అంశాలను ఆయన ప్రత్యేకంగా



ప్రస్తావించారు. కలెక్టర్ సందర్శనతో శిక్షణా కార్యక్రమానికి మరింత ఉత్సాహం నెలకొని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన విధానాలపై స్పష్టత పెరిగిందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎంఆర్ఓ కిరణ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్, ఎంపిఓ సంబందిత అధికారులు ఉన్నారు.

# బీర్పూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పులి సంచారంపై అప్రమత్తం చేస్తున్న అటవీశాఖ అధికారులు

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. అలాగే పశువుల కాపరులు వ్యవసాయ పనులకు ప్రజలు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు కోరుచున్నారు. జన్నారం నుండి గోదావరి నదీ దాటీ వచ్చిందని ఆదికరులకు సమాచారం ఉన్నందున అటవీ శాఖ అధికారులు గోదావరి తీరప్రాంతాలలో మరియు అడవులలో గాలింపు చర్యలు చేపడుతున్నారు బహిరంగ ప్రదేశాలలో బహిరంగ ప్రదేశాలలో అటవీ ప్రాంతాలలో ఎక్కడైనా పులిజాడ కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించాలని




తెలిపారు. గాలింపు కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గంగారం బీట్ ఆఫీసర్ కిరణ్ శ్రీనివాస్ నవీన్ మరియు బేస్కాం సిబ్బంది పాల్గొన్నారు.

# సాధారణ పౌరుడు వలె ఓటు హక్కు వినియోగించాలి

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

## తరుపున కలెక్టర్ వినతిపత్రం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



ఉద్యోగుల ఓటు హక్కు గోప్యత అవసరం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు సాధారణ పౌరుడు వలె ఓటు హక్కు వినియోగించే విధంగా అవకాశం కల్పించాలి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పిస్తూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగస్తులకు ముందస్తుగా సంబంధిత డిస్ట్రిబ్యూటర్ సెంటర్ వద్ద స్వస్తిక్ గుర్తు ఆధారంగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు భువనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు కోరారు ఉద్యోగుల యొక్క ఓటు హక్కు గోప్యతను పాటించి ఉద్యోగ ఉపాధ్యాయులు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించే విధంగా చూడవలెనని కోరారు ఇట్టి కార్యక్రమంలో సారంగాపూర్ జగిత్యాల్ అధ్యక్షులు జే. శ్రీనివాసరావు, కట్ట రామకృష్ణ పాల్గొన్నారు.

# బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రిచే భాగవత ప్రవచన జ్ఞాన యజ్ఞం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:




జగిత్యాల పట్టణంలో స్థానిక ధరూర్ శివారులోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో గత మూడు రోజులుగా అత్యంత వైభవవో పేతంగా, సాగిపోతున్న మహా భారత నవాహ్నిక ప్రవచన జ్ఞాన యజ్ఞం, సోమవారం కళ్యాణమండపం భక్తులతో కిక్కిరిసిపోయిందని, శృంగేరి శారదాపీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి,సనాతన ధర్మ సవ్యసాచి, డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, గారిచే సాగిపోతున్న భాగవత ప్రవచన జ్ఞాన యజ్ఞం ఎంతో అద్భుతంగా జరిగింది. శాస్త్రి గారు మహాభారతం అంటే మన నిత్యజీవితమే అని అనేక రకాల ఉదాహరణలతో ప్రవచన యజ్ఞం సాగిస్తున్నారు. ధర్మం తప్పి ఎవరికి కీడు చేయవద్దని మనసులో కూడా ఎవరికి కీడు తలపెట్టవద్దని, మహాభారత కథ కూడా ఇదే చెప్తుందని, అన్నారు. వ్యసనం జీవితాలను నాశనం చేస్తుందని, మహాభారతంలో పాత్రలు రుజువు చేస్తున్నాయని, అన్నారు. సోమవారం పాండవ జననం,కౌరవ జననం, ఘట్టాలను శాస్త్రి గారు శ్రోతలకు కళ్ళకు కట్టినట్టు వినిపించారు. ప్రవచనాలు జరుగుతున్నంత సేపు శ్రోతలు మంత్రముగ్ధులై వింటున్నారు. ప్రతిరోజు 1200 మంది దాకా అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారు. సత్య సాయి సేవ సమితి జగిత్యాల సభ్యులు ప్రతిరోజు అన్న ప్రసాదములో సేవలందిస్తున్నారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్, శీల శ్రీనివాస్, మార కైలాసం, కోటగిరి శ్రవణ్ కుమార్, బోనగిరి రామనారాయణ, ముసిపట్ల దేవేందర్, పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామానికి చెందిన జక్కుల వెంకట్ తల్లి ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



పరామర్శించారు వెంట మాజీ సర్పంచ్ నక్కల రవీందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ భూపెల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదుల పరిశీలన

## -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 గురు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## ప్రధాన పోలింగ్ కేంద్రాలలో ఫ్లాగ్ మార్చ్

# నిర్వహించిన జగిత్యాల రూరల్ పోలీసులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా స్వేచ్ఛ వాతవరణంలో సాగేందుకోసం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,ఆదేశాల మేరకు డి.ఎస్.పి రఘు చందర్,పర్యవేక్షణలో, జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్,ఆధ్వర్యంలో,రూరల్ ఎస్సై,50 మంది సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృతంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.జాబితాపూర్ లక్ష్మీపూర్ గ్రామంలోని ప్రధాన జాబితా,పోలింగ్ కేంద్రాలు కీలక విభాగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించారు.ఈ సందర్భంగా జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో జరగడానికి అన్ని బందోబస్తు విధులు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని,ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని.అందరూ స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని,ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా,సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడిన డయల్ 100 కి. ఫోన్ చేయగలరని తెలిపినారు .అలాగే ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ని కలిసిన

# ఏకగ్రీవంగా ఎన్నికైన ఆరో వార్డు సభ్యుడు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల్ మండలం రూరల్ ధర్మారం గ్రామ 6వ వార్డు మెంబర్ గా బెడద శంకర్ సుగుణ ఏకగ్రీవంగా ఎన్నికైన సం దర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలవగా వారిని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది.

## తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం

తిమ్మాపూర్, ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, కొత్తపల్లి, జూగుండ్ల తదితర గ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే గత



బీఆర్ఎస్ పాలకులు చేయలేని పని చేసి చూపించగలిగిందన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అధికార పక్షానికి చెందిన వారిని సర్పంచులుగా గెలిపించుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలకు మోసపోకుండా అధికార పార్టీకి చెందిన వారినే సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి గంకిడి లక్ష్మారెడ్డి , రామకృష్ణ కాలనీ అభ్యర్థి దావు సుజాత సంపత్ రెడ్డి, ఇందిరానగర్ సర్పంచ్ అభ్యర్థి సుంకే నరేందర్, కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి గోదరి లక్ష్మీ ౖ - రాజమల్లు, నేదునూరు అభ్యర్థి రెడ్డిగాని విజయ రాణి - రాజు, లక్ష్మీ ౖదేవిపల్లి అభ్యర్థి నీలం చంద్రారెడ్డి, రామా హనుమాన్ నగర్ అభ్యర్థి వడ్లకొండ లత తిరుపతి, జూగుంట్ల అభ్యర్థి పురం నర్సమ్మ, , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేష్, అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో ఫ్లాగ్ మార్చ్...

తిమ్మాపూర్, ప్రభాత వార్త : స్థానిక ఎన్నికల సందర్భంగా ఎల్ఎండి కాలనీ పోలీసులు ఫ్లాగ్ మార్చ్



తిమ్మాపూర్, నుస్తులాపూర్, మొగిలిపాలెం గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ లు పాల్గొన్నారు. ఫ్లాగ్ మార్చ్ లో భాగంగా మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల కోడ్ అమలు గురించి వివరిస్తూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని, ఎవరు రెచ్చగొట్టే మాటలు చెప్పలు చేయకూడదని ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరగాలి..

### కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్

మానకొండూర్: ప్రభాతవార్త : స్థానిక ఎన్నికలను మండల ప్రజలు శాంతి యుతంగా జరుపుకోవాలని కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ సీపీ ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్,సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో మానకొండూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఓటర్లందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్,ఎస్ఐ స్వాతి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సజావు కోసమే పోలీస్ కవాతు

### సిఐ జీ సదన్ కుమార్

చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండలం లో ఈ నెలలో జరిగే సర్పంచ్ ఎన్నికలు విజయవంతం కావటానికి వివిధ గ్రామాల్లో సోమవారం పోలీస్ కవాతు నిర్వహించారు. స్వేచ్ఛ వాతావరణం లో ఓటు హక్కును వినియోగించు కోవాలని, ప్రలోభాలకు గురి కావద్దని, అసత్యపు మాటలు నమ్మవద్దని,




ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కేసులు తప్పవని సీఐ జీ సదన్ కుమార్ అన్నారు. సోషల్ మీడియాలో వివాదాస్పద వాక్యాలు, ఫోటోలు, వీడియోలు, ఫార్వార్డ్ మెసేజ్ లు చేస్తే చర్యలు తప్పవని, పలాన పార్టీ వాళ్ళు గెలుస్తారని స్టేట్మెంట్ లు కూడా వాట్సప్లో ఇస్తే సోషల్ మీడియా యాక్ట్ ప్రకారం శిక్షలు తప్పవన్నారు. బెల్ట్ షాపులపై నిరంతరం తనిఖీ లు ఉంటాయని, ప్రతి గ్రామం లో పోలీస్ ప్రొటెక్షన్ ఉంటుందని, నిర్భయంగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ సాయికృష్ణ, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శోకసంద్రంలో పొలంపల్లి కుటుంబం...

### -- శ్రీనివాస్ రెడ్డికి ప్రణవ్ బాబు పరామర్శ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డికి తీరని లోటు ఏర్పడింది. శ్రీనివాస్ రెడ్డి తల్లి సమ్మక్క (80), గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో ఆమె మరణించడంతో గ్రామంలో ముఖ్యంగా పొలంపల్లి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చెల్పూర్ గ్రామానికి చేరుకొని శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వెళ్లి, సమ్మక్క భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ బాబు శ్రీనివాస్ రెడ్డిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు. సమ్మక్క మృతికి గల కారణాలను, చివరి రోజుల్లో ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క చేసిన సేవలను, ఆమె కుటుంబానికి అందించిన తోడ్పాటును స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ సమ్మక్క మరణం పొలంపల్లి కుటుంబాని తీరని లోటు అని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని, శ్రీనివాస్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఈ బాధను తట్టుకునే శక్తిని పొందాలని కోరుకుంటున్నాను అంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రణవ్ బాబు వెంట హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మండలంలోని ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.





# కరీంనగర్ వార్త

## మోసపోతే గోసపడతాం... కాంగ్రెస్ పాలన నడుస్తోంది...

### -- కాంగ్రెస్ పార్టీతో కష్టాలు తప్పవు

### -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

కమలాపూర్, ప్రభాత వార్త: ఈసారి ఎన్నికల్లో మోసపోతే గోసపడతామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కమలాపూర్ మండలంలోని అంబాల, గూడూరు, కమలాపూర్, గ్రామాల్లో రోడ్షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చెప్పినట్టే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నడుస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తికి మాట్లాడే హక్కు లేదని, కాంగ్రెస్ పార్టీతో కష్టాలు తప్పవని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్లను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని



హామీలతో అధికారంలోకి వచ్చిందని, రాష్ట్ర ప్రజలకు కష్టాలు తప్పట్లేదని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్లారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలన్నీ నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు.కళ్యాణలక్ష్మి రూ. 1,16,000 తో పాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు అమలు చేయలేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. మహిళలకు రూ. 2500, గ్యాస్పై రూ. 500 సబ్సిడీ, వికలాంగులకు రూ. 6000, వృద్ధులకు రూ. 4000 ఇస్తామని హామీ ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, గూడూరు, భీంపల్లి గ్రామాల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్లను గెలిపించాలని పాడి కౌశిక్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, మాజీ ఎంపిటిసి పాక లక్ష్మి రవీందర్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి..

## అభివృద్ధికి పట్టం కట్టండి..

### కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్ పిలుపు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:;;

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టి రెండు సంవత్సరాల ప్రజాపాలన దిగ్విజయంగా ముగించుకుని స్థానిక సంస్థల బలోపేతానికి ఎన్నికలు నిర్వహిస్తున్న ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో ప్రతి గ్రామానికి జరిగిన అభివృద్ధి అర్హులైన పేదలకు లబ్ధి దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్, బిజెపి పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధిలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ సోమవారం పిలుపునిచ్చారు. వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేత మాజీ ఎంపిపి పల్లె రాజమల్లుగౌడ్, పలువురు మాజీ సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి ప్రణవ్ సమక్షంలో కండువాలు కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రజాపాలనను బలపరుస్తూ మాజీ ఉప సర్పంచ్ మారుముల్ల రాజేందర్, దళితసంఘాల నాయకుడు జీడి సమ్మయ్యలతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. అనంతరం ఓడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ నెల 11న కమలాపూర్ మండలంలో మొదటి దశలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలోని మర్రిపల్లి, మర్రిపల్లిగూడెం, వంగపల్లి, ఉప్పలపల్లి, అంబాల గ్రామాలలో కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్ సుడిగాలిలా పర్యటించారు. గ్రామాలలో ప్రజలు ఓడితల ప్రణవ్‌కు అడుగడుగున ఘన స్వాగతం పలుకుతూ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గ్రామాలలో అశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వార్డు సభ్యులను, సర్పంచ్‌లను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుందని, ఈ దఫాలో మరో మూడేళ్లు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని, ఈ ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధికి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి చేరవేసే బాధ్యత తాను తీసుకుంటున్నానని ఓడితల ప్రణవ్ ఆయా గ్రామాల ప్రజలకు అభయం ఇచ్చారు.

**రెండేళ్లుగా మీ ఇద్దరి స్థానం ఎక్కడ..?**

గడిచిన రెండు సంవత్సరాలలో హుజురాబాద్ నియోజకవర్గంలో గెలుపొందిన నాయకుడు, ఓటమిపాలైన నాయకుడు ఈ రెండేళ్లు ఎక్కడున్నారని, మీ ఇద్దరి వల్ల ఈ నియోజకవర్గానికి, ఈ ప్రాంత ప్రజలు జరిగిన ఉపకారమేమిటని పరోక్షంగా బిఆర్ఎస్, బిజెపి నేతలను ఓడితల ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం హుజురాబాద్ వైపు వస్తున్నారని, ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ గడ్డకు ఒక రూపాయి నిధులైన తీసుకొచ్చాడా..? అని ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డి తన వింత ప్రవర్తన వల్ల హుజురాబాద్ నియోజకవర్గ పరువు తీస్తున్నాడని, గతంలో రెండేళ్లు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా ఉండి హుజురాబాద్‌కు ఏం చేయలేకపోయాడని, ఇప్పుడు ఎమ్మెల్యేగా రీల్స్ చేసుకుంటూ గడుపుతున్నాడని, ఎమ్మెల్యేనే ఏ అభివృద్ధి పనులు చేయనప్పుడు ఆ పార్టీ అభ్యర్థులు గ్రామాలకు ఏం అభివృద్ధి చేస్తారని ప్రణవ్ ప్రశ్నించారు.

**గడప గడపకు.. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం..**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా చేస్తూ వస్తున్నదని 10 ఏళ్లు అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని, 10ఏళ్లలో ఇవ్వలేని రేషన్‌కార్డులను, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సన్నబియ్యం పంపిణీలాంటి పథకాలు ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకువచ్చిందని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల సమయంలో లబ్దిదారులు భావోద్వేగానికి లోనవుతుంటే.. వారి ఆవేదనతో బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లు వారితో అడుకుందని, అదిగో.. ఇదిగో.. ఇండ్లు ఇస్తామని చెప్పిన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలతో ఓట్లు వేయించుకున్న బిఆర్ఎస్ నాయకులు, కనీసం కట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు ప్రజలకు ఇవ్వలేకపోయారని, వారి చేతకాని పనితీరును ప్రజలు అసహించుకుంటున్నారని ఓడితల ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల్సాని రమేష్, వంశీధర్, కుమారస్వామిలతో పాటు పలువురు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ల పుణ్యమా..

**సర్పంచ్ పదవి సైడ్ అయిపోయింది... ఉప సర్పంచ్ పదవికి డిమాండ్ పెరిగింది..**

**చెక్ పవర్ ఉంది.. చేజారిపోనివ్వద్దు.. పట్టాలి ఉడుముపట్టు..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత స్థానిక సంస్థలకు ఐదేళ్ల కాల పరిమితి ముగిసిపోయి మరో రెండేళ్లు గడిచిపోయినప్పటికి ఏడు సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్‌గిరికి పోటీచేయాలని కళ్లల్లో వత్తులు వేసుకుని ఏడేళ్లుగా ఎదురుచూసిన వేలాది మందికి రిజర్వేషన్ల పుణ్యమా అని మొదటి దఫా నోటిఫికేషన్‌లో ఆశలు రేకెత్తించిన న్యాయస్థానం జోక్యంతో రద్దు అయిపోయిన మొదటి దశ రిజర్వేషన్లు, రెండోవ దఫా రిజర్వేషన్లు వచ్చే సరికి సర్పంచ్‌గిరికి రిజర్వేషన్ల పుణ్యమా అని, ఆ పదవి సైడ్ అయిపోయింది. దీనితో గ్రామాలలో ఎదురుచూసిన అశావాహుల ఆశలు అడిఆశలు కావడంతో రేపు 11వ తేదిన, 14వ తేదిన, 17వ తేదిలలో జరుగుతున్న ఎన్నికలలో ఎక్కడ చూసిన సర్పంచ్ పదవికన్న ఉప సర్పంచ్ పదవిపై గ్రామపంచాయితీల్లో డిమాండ్ ఏర్పడింది. దీనికంతటికి కారణం గ్రామ సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్‌కు జాయింట్ చెక్ ఫవర్ ఉండడంతో ఉప సర్పంచ్‌గిరికి అశావాహులు పెరిగిపోయారు. గ్రామాలలో సర్పంచ్‌గిరికి రిజర్వేషన్లు కలిసిరాని చోట్ల ఇంత కాలంగా సర్పంచ్‌గా పోటిచేద్దామనుకున్న పలువురు అభ్యర్థులు వాళ్ల మంది మార్బలం, వారి కుల ఘణం, అధికంగా ఉన్న వార్డులలో వార్డు మెంబర్‌గా గెలిచి, ఉప సర్పంచ్ అవ్వాలని కరీంనగర్ జిల్లాలో 11న జరుగుతున్న మొదటి దశఎన్నికలతో పాటు జరుగనున్న మిగిత దశ ఎన్నికలలో సైతం లక్షల్లో డబ్బు ఖర్చు పెడుతూ, మద్యాన్ని ఏరులై పారేస్తున్నారు. ఎక్కడ ఖర్చుకు వెనుకాడడం లేదు. ఎస్సి, ఎస్టి జనరల్ రిజర్వేషన్లు స్థానాలలో ఉప సర్పంచ్ పదవికి ఆయా గ్రామాలలో విపరితమైన పోటో ఎక్కువగా ఉన్నట్లు ప్రభాతవార్త విశ్లేషణలో వెల్లడైంది. ఏ గ్రామంలో చూసిన సర్పంచ్ పదవికి ఎంత డిమాండ్ ఉందో. అంతకుమించి ఉప సర్పంచ్ పదవి కోసం వార్డు మెంబర్ల మద్దతు కోసం గ్రామాలలో ఎన్నికలకు ముందే ఆ్యపండలు వేస్తున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కులగణం అధికంగా ఉన్న వార్డులలో ఒకరికొరు వార్డు మెంబర్‌గా గెలవడం కోసం సహకరించుకుంటున్నారు. ఒక్కొక్క వార్డు మెంబర్‌ను ఎన్నికలలో గెలిపించుకోవడం కోసం ఉప సర్పంచ్ ఆశిస్తున్న వారు వార్డుకు 50వేలు మొదలుకుని, 2లక్షల వరకు ఖర్చు చేయడానికి వెనుకాడడం లేదు. హుజురాబాద్ నియయోజకవర్గంలో కమలాపూర్ మండలంలో మొదటి దశలో జరుగనున్న సరనపంచ్ ఎన్నికలలో ఉప సర్పంచ్ పది కోసం ఆశవాహులు.. ఇప్పటి నుండే బేరాసారాలు మొదలెట్టారు. ఎదిఏమైనప్పటికి మన గ్రామంలో మన వర్గానికి సర్పంచ్ గిరి చేజారిపోవడం కొంత లోటే అయినప్పటికి జాయింట్ చెక్ పవర్ ఉండడంతో ఈ పదవి చేజారిపోనివ్వద్దని, ఎంత ఖర్చుకైన భరించుకుని ఉడుంపట్టు పట్టాలని గ్రామాలలో ఉపసర్పంచ్ ఆశించే అభ్యర్థులు గ్రామాలలో తలమునకలు ఐపోతున్నారు.




హుజూరాబాద్ వార్త



## ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామం మీదుగా మండలములోని




పోతిరెడ్డిపల్లి, కొండపాక ఇసుక రీచ్ ల నుండి లారీల ద్వారా సరఫరా జరుగుతుందని, లారీల ద్వారా విపరీతమైన దుమ్ము, దూళీ లేచి ఇండ్లల్లోకి ప్రవేశించడముతో మేము కనీసం శ్వాస తీసుకునే పరిస్థితి లేదని ఆగ్రహించిన గ్రామస్థులు లారీలను అడ్డుకోవడంతో ఎక్కడి లారీలు అక్కడే నిలవడంతో సమాచారం అందుకొన్న ఏఎస్ఐ వెంకట రెడ్డి సంఘటన స్థలానికి వారిని వారింప చేసి నీటిని స్ప్రే చేయిస్తామని చెప్పి వారికి హామీ ఇవ్వడంతో ధర్నా ను విరమించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు...

వీణవంక, ప్రభాత వార్త:

సర్పంచ్ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీ కి ఒక్కొక్కరు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, రెండు సంవత్సరాలలో అభివృద్ధి చేసి చూపెట్టిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్



నాయకత్వాన్ని బలపరుస్తూ సోమవారం మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి పల్లె రాజమల్లు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజేందర్, దళిత సంఘాల నాయకుడు జీడి సమ్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు, కుల సంఘాల నేతలు, పలువురు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు రాగా నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ పార్టీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, విజయపాల్ రెడ్డి, సదాశివ రెడ్డి, వద్దే పల్లి రాజగోపాల్, రాజేందర్ రెడ్డి, బావు ఐలయ్య, గట్టయ్య, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎస్ఐ ఆవుల తిరుపతి ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు గురించి, వాటి నుండి ఎలా తప్పించుకోవాలి, గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యతతో పాటు వ్యక్తిగత సమాచారంను సామాజిక మాధ్యమంలో ఉంచకూడ దని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఒకవేళ ఎవరినైనా సైబర్ మోసానికి గురి చేసినట్లయితే గంట వ్యవధి లోపల 1930 కి కాల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.



# రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నరసింహారెడ్డితో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డిసెంబర్ 9న రెండవ విడత ఎన్నికల సిబ్బందికి, డిసెంబర్ 12 న మూడవ విడత ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని, ఆ సమయంలో రిటర్నింగ్ అధికారులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న జరిగిన మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ మొత్తం సుమారు 68 వరకు వచ్చాయని తెలిపారు. ప్రతి మండల ఎంపిడిఓ కార్యాలయంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం



6 గంటల వరకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్లతో రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని, ఫారం 14, ఎన్నికల విధుల ఆర్డర్ కాపీ తో వచ్చిన సిబ్బంది వివరాలు ఓటర్ జాబితాలో పరిశీలించి, వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే సమయంలో బ్యాలెట్ పేపర్ వెనకాల సంతకం చేసి ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

డీసీపీ బి. రామ్ రెడ్డి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా

వినియోగించుకోవాలని పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి తెలిపారు గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, న్యాయంగా జరగేందుకు డీసీపీ తోపాటు, ఏసీపీ గజ్జి కృష్ణ , సీఐ సుబ్బారెడ్డి లతో కలిసి సోమవారం మండలంలోని 09 సున్నిత పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల కోడ్ అమలు, నియమ నిబంధనలు పై, ప్రతి కేంద్రంలో ప్రజలతో డీసీపీ మాట్లాడుతూ, . ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత పెంపొందించడం, క్రమశిక్షణ పాటించడం, శాంతి భద్రతల నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. స్వేచ్ఛగా ప్రచారం చేయడం ఓటు వేయడం ప్రజాస్వామ్య హక్కు అని ప్రతి ఓటు విలువైనది. ప్రతి ఒక్కరూ ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు స్వేచ్ఛగా వినియోగించుకోవడం కీలకం అని సూచించారు. ఈ కార్యక్రమంలోఆయనతోపాటు స్థానిక ఎస్సై వెంకటేష్,సిబ్బందిపాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం రోజున ఎంపీపీఎస్ ఆవరణలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులైన విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూలపల్లి మండల విద్యాధికారిని కే.సరస్వతి హాజరై మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులైన విద్యార్థులను చిన్న చూపు చూడకుండా వారిని ప్రోత్సహిస్తూ చదివించి అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఎల్ఎఫ్ ఎల్ హెచ్ఎం ఏ.రాజయ్య, స్కూల్ కాంప్లెక్స్



ప్రధానోపాధ్యాయులు కే. రవీందర్, జడ్పీహెచ్ఎస్ పెద్దాపూర్ ప్రధానోపాధ్యాయులు కే.రాగమయి,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఐఈఆర్పి అనిల్ కుమార్,సిఆర్పిలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల రహిత సమాజం మనందరి బాధ్యత

గోదావరిఖని ట్రాఫిక్ ఏసిపి చెల్పూరి శ్రీనివాస్

పెద్దపల్లిలో వాహనాల తనిఖీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల రహిత సమాజం మనందరి బాధ్యతని గోదావరిఖని ట్రాఫిక్ ఏసిపి చెల్పూరి శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం కూడలి వద్ద సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించని, కారులో ప్రయాణించే డ్రైవర్లు సీట్ బెల్ట్ పెట్టుకొని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి, లేని వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఒకవేళ వాహన తనిఖీల్లో పట్టుబడితే చర్యలుంటాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపితే వాహనంపై నియంత్రణ ఉండక ప్రమాదాలకు గురయ్యే అవకాశాలుంటాయని తెలిపారు. చాలా వరకు రోడ్డు ప్రమాదాలు మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వల్లనే జరుగుతున్నాయని అన్నారు. పరిమిత వేగంతో ప్రయాణించాలని అన్నారు. సెల్‌ఫోన్, ట్రిపుల్ రైడ్ చేయవద్దని సూచించారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానాలు విధించడంతోపాటు చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి.అనిల్ కుమార్‌తోపాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.





# పెద్దపల్లి వార్త

## మెడల్స్ సాధించిన విద్యార్థులు

-రాష్ట్ర స్థాయి ఓపెన్ కిక్ బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈ నెల 6, 7 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో గోదావరిఖనికి చెందిన ఫైటింగ్ ఛాంప్స్ విద్యార్థులు సత్తా చాటారు. ఎస్.సాయిశ్రీతిక్33 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్, వి.సిద్దార్థ్37 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్, బి.ఉదంతిక 46 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్, ఎం హర్ష 55కేజీల విభాగంలో సిల్వర్ మెడల్, జె.వివాన్ తేజ 30కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను ఫైటింగ్ ఛాంప్స్ జనరల్ సెక్రటరీ కె.కుమార్, ప్రెసిడెంట్ ఆర్.రాజకుమార్, తల్లిదండ్రులు అభినందించారు.

## సమ్మిట్ లో జనక్ ప్రసాద్ కీలక ప్రసంగం

జస్ట్ ట్రాన్సిషన్ చర్చ ఆకర్ష

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగిన ప్రతిష్ఠాత్మక రైజింగ్ తెలంగాణ – గ్లోబల్ సమ్మిట్ 2025లో రాష్ట్ర కనీస వేతన సలహా మండలి అధ్యక్షుడు, ఐఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. జనక్ ప్రసాద్ పాల్గొని చేసిన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## జిడికే-5 ఓసిలో 56వ రక్షణ పక్షోత్సవాలు ప్రారంభం

గోదావరిఖని ,ప్రభాతవార్త: ఆర్జీ-1 ఏరియా జిడికే-5 ఓసిలో సింగరేణి స్థాయి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తనిఖీ కన్వీనర్, ఎస్టేట్ కార్పొరేట్ ప్రధాన అధికారి లక్ష్మీ ్రపతి, ఆర్జీ-1 ప్రధాన అధికారి లలిత్ కుమార్, ఆర్జీ రీజియన్ రక్షణ జియం మధుసూదన్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో రక్షణ పక్షోత్సవాల కన్వీనర్ లక్ష్మీపతి, రీజియన్ రక్షణ జియం మధుసూదన్, కార్పొరేట్ కమిటీ సభ్యులు, ఎన్విరాన్మెంట్ విభాగం బొల్లం శ్రీనివాస్, సోలార్ విభాగం విజయ ప్రసాద్, ఏరియా సర్వే అధికారి లక్ష్మీ ్మ రాజు, ఎన్విరాన్మెంట్ అధికారి తిరుపతి, ఏరియా హాస్పిటల్ పద్మ, ప్రాజెక్టు అధికారి రమేష్, స్వాత్యుత్తర మేనేజర్ రమేష్ బాబు, మేనేజర్ అనిల్ గబలే, కార్మిక సంఘాల ప్రతినిధులు పానుగోటి శ్రీనివాస్ రావు, అరెల్లి పోషం, పిట్ ప్రతినిధులు రమేష్, ప్రభుదాస్ సహా అనేక మంది ఉద్యోగులు పాల్గొన్నారు.



# అమ్మకు అరుదైన గౌరవాన్ని ఇచ్చిన కొడుకులు

## ఘనంగా అమ్మకు పాదపూజ

చొప్పదండి ప్రభాతవార్త

వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ఉన్నారంటే చీదరించుకునే కొడుకులే ఈ నవీన నాగరికత కాలంలో ఎక్కువగా ఉన్నారని చెప్పక తప్పదు వృద్ధాప్యంలో తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలలో చేర్పించిన వారు ఎందరో ఉన్నారు రోజురోజుకు వృద్ధాశ్రమాల సంఖ్య కూడా పెరుగుతుంది కానీ ఓ తల్లికి జన్మించిన కొడుకులు మాత్రం తల్లికి అరుదైన గౌరవాన్ని ఇచ్చి కొడుకులుగా మేమున్నాము అని అందరూ ఇలా చేయాలని సమాజానికి ఒక సందేశాన్ని ఇచ్చారు అమ్మకు పాదపూజ పేరిట వేదమంత్రాల సాక్షిగా అమ్మ పాదాలను కడుగుతూ ఆ నీళ్లను తలపై చల్లుకొని అమ్మ యొక్క గొప్పతనాన్ని నలుమూలల చాటు చెప్పారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన దొంత శ్యామల భర్త కీర్తిశేషులు దొంత రాములు కుమారులు దొంత శ్రీనివాసరావు అన్నపూర్ణ దంపతులు దొంత శ్రీధర్ రావు లక్ష్మీ సంధ్య దంపతులు జన్మనిచ్చిన తల్లికి కరీంనగర్ నగరంలోని మైత్రి రెసిడెన్సి లో అమ్మకు పాదపూజ పేరుతో ఘనమైన పాదపూజను నిర్వహించారు అమ్మకు ప్రేమతో ఆప్యాయతతో కాళ్లు కడిగి అమ్మ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేశారు ఈ సందర్భంగా వారిని పలువురు ప్రత్యేకంగా



అభినందించారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మే లేకుంటే మనకు జన్మ లేదని అన్నారు తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు తరలించకుండా సేవ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కూతుర్లు రేణుకాదేవి చంద్రమోళి దంపతులు రామాంజలి నవీన్ కుమార్ దంపతులు మనవలు మనవరాండ్లు కట్టెకోల అభిరామ్ కట్టెకోల ఇందు శీతల్ భువనకృతి రాజ్యలక్ష్మి శివరాం కార్తీక్ చందు ఆదిత్య చందు స్పందన శ్రేష్ఠ పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-మల్యాల ఎస్సై నరేష్ కుమార్**

మల్యాల, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మల్యాల ఎ.నరేష్ కుమార్ కోరారు, సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ, ఈనెల 14న జరగనున్న ఎన్నికల సందర్భంగా ఒక వేయి మంది పోలీసు అదనపు బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు, ఇప్పటికే మండల వ్యాప్తంగా రౌడీషీటర్లు, అల్లరి మూకలు, డీజే సిస్టం, బెల్ట్ షాప్ నిర్వాహకులను తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసినట్లు ఎస్సై వివరించారు, పోలింగ్ రోజు, మర్నాడు కూడా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలింగ్ రోజు ర్యాలీలకు చేయరాదని, తదుపరి విజయోత్సవాలకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు, అంతేకాకుండా, ఎన్నికల సందర్భంగా మతాలు, కులాలు అభ్యర్థుల వ్యక్తి గతం కు సంబంధించి వాట్సాప్ ఫేస్బుక్ ఇతర మాధ్యమాలలో పోస్టులు పెడితే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు, అభ్యర్థి పేరు, ఎన్నికల గుర్తుకు సంబంధించి తాము ఓటు వేసామని పేర్కొంటూ ఓటర్లను ప్రభావితం చేసేలా సామాజిక మధ్యలలో రీల్స్ పోస్ట్ చేస్తే కూడా కేసులు నమోదు అవుతాయన్నారు, సోషల్ మీడియాపై ప్రత్యేకించి పోలీసు నిఘా ఉంటుందన్నారు, మండలంలో 19 గ్రామాలలో 25 లొకేషన్ లో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఎన్నికల నిబంధనల కు లోబడి అభ్యర్థులు తమ ప్రచారాలు నిర్వహించుకుని సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు,

## ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడి ఇంటిలో దొంగతనం

### మూడు తులాల బంగారం, ముప్పై వేల నగదు చోరీ.. కేసు నమోదు,.. దర్యాప్తు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో సాయిబాబా గుడి సమీపంలో ఉన్న పట్టణంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న దామెర సుధాకర్ ఇంటి తాళాలు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలో ఉన్న బీరువాలను తెరిచి అందులో ఉన్న మూడు తులాల బంగారం ముప్పై వేల నగదు, ఇతర వెండి వస్తువులను ఎత్తుకెళ్లినట్లు సుదాకర్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 3వ తేదీన తిరుపతి దైవదర్శనానికి వెళ్లి తిరిగి వచ్చే సరికి ఇంటి ముందు తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడినట్లు ఉండడంతో సుదాకర్ ఇరుగుపొరుగు వారిని పిలిచి, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఇంటిలోకి చొరబడిన దొంగలు ఇంటిలోని బీరువాలను ఇతర అల్మారాలను గంటల తరబడి అనువనువు శోధించినట్లు జరిగిన సన్నివేశం దృవీకరిస్తున్నది. బీరువాలో దాచి ఉంచుకున్న బంగారం, నగదు, వెండి వస్తువులు దొంగలు ఎత్తుకెళ్లినట్లు సుధాకర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట పట్టణంలో గడిచిన ఆరు మాసాలలో దొంగతనాల పరంపర యధావిధిగా కొనసాగుతూనే ఉన్నది. గత సంవత్సరం హౌసింగ్‌బోర్డు కాలనీలో మూడు ఇండ్లు తాళాలు పగులగొట్టి దోపిడికి గురైన స్థానిక పోలీసులు ఇంత వరకు ఏం చేదించలేకపోయినట్లు బాధ్యులు వాపోతున్నారు. పట్టణంలో తాళం వేసి ఉన్న ఇండ్లు 48 గంటల్లో దోపిడికి గురైనట్లు పట్టణ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల పెట్రోలింగ్ లేకపోవడం వల్లనే దొంగతనాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాదవశత్తు గాయపడ్డ అర్జున్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 44వ వార్డు నాయకులు కొండేరి దాసు తండ్రి అర్జున్ ప్రమాదవశత్తు గాయపడి జగిత్యాలలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ దాసరి ప్రవీణ్ భోగ అరవింద్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నియమావళి మార్గదర్శకాలు తప్పక పాటించాలి

**జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్**

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14 న సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో, పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు (పీఓలు, ఏపీఓలు) సోమవారం జెడ్ పి హెచ్ ఎస్ వెంకటాపూర్ లో ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సందర్శించి, ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు మరియు మార్గదర్శకాలను అధికారులు తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ యొక్క నియమ నిబంధనలు క్షుణ్ణంగా తెలుసుకుని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ రాజు , ఎంపి ఓ , ఆర్.ఓ.లు, ఏ ఆర్ ఓలు, పి.ఓ.లు., ఏపి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచిని సన్మానించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని పెద్ద కుర్మపల్లె గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మావురం సుగుణ దామోదర్ రెడ్డి నీచొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో కలవగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు రోజుల్లో గ్రామ భివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ ప్రజల ఋణం తీర్చుకునేలా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, గొల్లె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి ఎల్ఈడి లైట్లు వితరణ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని సీతారామచంద్ర ఆంజనేయస్వామి ఆలయానికి ఎల్ఈడి లైట్లు వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ముద్దం లక్ష్మి కుమార్ దంపతులు ఎల్ఈడి లైట్లు ఆలయ నిర్వాహకులకు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కూర్మాచలం రత్నాకరా చార్యులు వారికి ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముష్కే వెంకటరెడ్డి శ్రీనివాస్ శ్రీనివాస శర్మ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బి.సోని రాజశేఖర్ గౌడ్ పాడిశెట్టి భద్రయ్య గుర్రం నారాయణరెడ్డి భూమారెడ్డి చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజలందరూ నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త**



పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భగావేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి విభేదాలు సృష్టించవద్దు అని ఎలాంటి ప్రలోభాలకు లొంగవదద్దు అని ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఓటరు నియమావళిని తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాటించవలసిన నిబంధనలు, ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల పేరుతో గ్రామాల్లో వర్గాలు లేదా విభేదాలు సృష్టించడం పూర్తిగా చట్ట విరుద్ధం.సామరస్య వాతావరణాన్ని కాపాడాలి.ఓటర్లు మద్యం, నగదు, ఉచితాల పంపిణీ లాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండాలి అని కోరారు.ఇటువంటి పంపిణీకి పాల్పడే వారిపై, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనవసరం గా కేసు లు చేసుకొని భవిష్యత్తులో ఇబ్బంది పడకూడదు అని సూచించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ,రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం ,బోయినపల్లి ఎస్ రమాకాంత్, ఆర్ ఎస్ ఐ శ్రీనివాస్ మరియు జిల్లా పోలీస్ సిబ్బంది,హోం గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రంలా పరిశీలన

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

అదనపు కలెక్టర్ గడ్డం నాగేష్

**ప్రభాతవార్త కోనరావుపేట**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలించి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను సందర్శించారు. అక్కడి నుంచి నేరుగా తహసీల్ కార్యాలయానికి చేరుకొని భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులపై ఆరా తీశారు.కొనుగోలు కేంద్రాల్లో.. కోనరావుపేట మండలం మల్కపేట, కోనరావుపేట, నిజామాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు, తరలింపు తదితర అంశాలపై ఆరా తీశారు. ఆయన వెంట తహసీల్దార్ వరలక్షి ్రి, ఎంపీడీఓ స్నిగ్ధ ఎస్సై ప్రశాంత్ రెడ్డి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చెల్మెడ

**చందుర్తి ప్రభాతవార్త**



చందుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య తండ్రి దేవయ్య అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సోమవారం పరామర్శించారు, చెల్మడ వెంట ప్యాక్స్ చైర్మన్ జలగం కిషన్ రావు, సీనియర్ నాయకులు డప్పుల అశోక్, చిలక పెంటయ్య, మ్యాకల పర్శరాములు, భైరగోని రమేష్ గౌడ్, రమేష్ రావు, ఇస్మాయిల్, దేవయ్య, రామతీర్థపు రాజు, నిమ్మశెట్టివిజయ్, నరేష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**వేములవాడ, ప్రభాతవార్త:**

గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన వసతులపై ఆరా తీసి, అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్, కౌంటింగ్ కు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వసతుల తీరును అడిగి తెలుసుకున్నారు. వేములవాడ అర్బన్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి ఇంచార్జి కలెక్టర్ తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తదితరులు ఉన్నారు

## రాజన్న, భీమన్న చెంత భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర స్వామి చెంత భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. 35వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## సీనియర్ జర్నలిస్టుకు చల్మెడ పరామర్శ

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడకు చెందిన సీనియర్ జర్నలిస్టు దాసరి దేవేందర్ తండ్రి దాసరి ఎల్లప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం వారి స్వగ్రామమైన సిరిసిల్లలోని వెంకంపేటకు బిఆర్ఎస్ వేములవాడ ఇన్ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సెలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, పోతు అనిల్ కుమార్, పాత్రికేయులు హింగే శ్రీనివాస్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త**



వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిలువలు పరిశీలించి, సేకరణ, తరలింపు గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీ, తదితర అంశాలపై ఆరా తీశారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓలు శ్రీనివాస్, కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోతో ఆత్మస్థైరం పెంపొందించుకోవచ్చు

రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో విద్యార్థులకు బంగారు పతకాలు

కనగర్తి ఉన్నత పాఠశాల హెచ్ఎం వినోద్ కుమార్

**కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:**



తైక్వాండోతో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పాటు క్రమశిక్షణ పెంపొందించుకోవచ్చని కనగర్తి జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వేములవాడ పట్టణంలో వీర కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో మండలంలోని కనగర్తి జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన శరణ్య,పల్లవి, వైష్ణవి, రేష్మ,రుచిత, నక్షత్ర,వర్ష, నిత్య,వైష్ణవి రచన విద్యార్థులు కుమిటి విభాగంలో 10 బంగారు పతకాలు సాధించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. బాలికలు తైక్వాండో నేర్చుకోవడంతో మానసిక దృఢత్వంతో పాటు తెగింపు వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాతోని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ ఏం.శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఏ. కనకయ్య, శ్రీనివాస్ విద్యార్థులు ఉన్నారు.

## బండపల్లిలో బిజెపికి తప్పిన రెబల్ బెడద

**చందుర్తి –నప్రభాతవార్త:**

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో బిజెపి సర్పంచ్ అభ్యర్థి తీపి రెడ్డి మనోహర్ రెడ్డికి రెబల్స్ బెడద తప్పింది, బిజెపి పార్టీ నుండి మనోహర్ రెడ్డి తో పాటు మరో వ్యక్తి అంబాల శ్రీకాంత్ నామినేషన్ వేయగా అధిష్టానం శ్రీకాంత్‌ను బుజ్జగించి పోటీ నుంచి తప్పించింది, దీంతో మనోహర్ రెడ్డి గ్రామంలో కార్యకర్తలు కలుపుకుంటూ ముందుకు వెళ్తున్నారు. మనోహర్ రెడ్డి బిజెపి అభ్యర్థిగా రంగంలో దిగి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బండపల్లి గ్రామంలో నలుగురు అభ్యర్థులు రంగంలో ఉండగా పల్లె మీద నుండి మనోహర్ రెడ్డి పోటీ చేస్తున్నారు, ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి అధిష్టానం తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ ప్రకటించడం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి చిన్నమనేని వికాస్ రావు, పార్టీ క్యాడర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని వార్త

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించండి

### గోదావరిఖని ఎసిపి మడత రమేష్

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ కోరారు. ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ ఆధ్వర్యంలో ముత్తారం మండలంలో ఎన్నికల కోడ్‌పై ప్రజలకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి మడత మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీల్లో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేసినట్లయితే తమకు సమాచారం అందితే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి గొడవలు, దూషణలకు తావు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. సోషల్ మీడియాపై నిఘా ఉంటుందని, ఎలాంటి అభ్యంతరాలు తమ దృష్టికి వచ్చిన గ్రూప్ అడ్మిన్లపై



చర్యలుంటాయని హెచ్చరించారు. అనంతరం పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. మండలంలోని మారుమూల ప్రాంతమైన శాత్రాజుపల్లికి మానేరు వాగు దాటి వెళ్లి అక్కడ ప్రజలకు కూడా ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలున్నారు.

## ఎక్లాస్పూర్ లో చెన్నవేన లత సదానందంకు జన నీరాజనం

మంథని ప్రభాతవార్త;



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రచారం జోరుగా సాగుతుంది. ఇక్కడ మాజీ సర్పంచ్ చెన్నవేన లత సదానందం ప్రచారానికి ప్రజలు జన నీరాజనం పలుకుతున్నారు. గ్రామంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి గత ఐదు సంవత్సరాలలో పరిష్కారం చూపెట్టి ప్రజల మన్ననలు అందుకున్నారు. రెండవసారి సర్పంచ్ బరిలో ఉన్న వీరికి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని తంగళ్ళపల్లి, నెల్లిపల్లె, శాస్త్రులపల్లి ప్రాంతాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇతర అభ్యర్థుల కన్నా వీరి ప్రచారంలో అగ్రభాగం లో మహిళలు ఉండటం విశేషం. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటూ అందరికీ అందుబాటులో ఉంటున్న చేన్నవేన లత సదానందం కు గ్రామ ప్రజలు అండగా నిలిచి మద్దతు తెలుపుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రానున్న ఐదు సంవత్సరాలు గ్రామంలో సమస్యలు లేకుండా చూస్తానని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధిలో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా లత సదానందం మాట్లాడుతూ ఉంగరం గుర్తుపైన ప్రజలు ఓటు వేసి తమకు అండగా నిలిచి గెలిపించాలని వారు కోరుతున్నారు.

## పోతారంలో గెలుపు బాటలో ఎడ్ల ఆదిత్య

మంథని రూరల్ ప్రభాతవార్త;



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని పోతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల ఆదిత్య గెలుపు నల్లేరు పైన నడకలా మారింది. పోతారం గ్రామంలో ప్రజలకు నిత్యము అందుబాటులో ఉంటూ అందరికీ తలలో నాలుకల ఉన్న ఎడ్ల ఆదిత్య గెలుపు కోసం గ్రామంలోని అన్ని వర్గాల వారు ఏకతాటి పైకి వచ్చి ప్రచారం చేస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అదేవిధంగా ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తీసుకో వచ్చి ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆదిత్య ప్రజలకు హామీలు ఇస్తున్నారు. గ్రామ ప్రజలందరూ తమకు మద్దతుగా నిలిచి ఉంగరం గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఆదిత్య గెలుపు కోసం గ్రామంలోని మహిళలు , యువకులు అందరూ కలిసికట్టుగా గ్రామంలో ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆదిత్య గెలుపు బాటలో ఉన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ ముత్తారం మండల అధ్యక్షునిగా నారాయణరావు

ముత్తారం, ప్రభాతవార్త:



పిఆర్‌టియు టిఎస్ ముత్తారం మండల అధ్యక్షునిగా నారాయణ రావు, అసోసియేట్ అధ్యక్షునిగా సిహెచ్.వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం వారిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తమను నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి, సహకరించిన ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి చొప్పరి తిరుపతిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పిఆర్ఎస్ టిఎస్ సంఘం నియమావళి పాటిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలనికి ముందుండి కృషి చేస్తామని అన్నారు. కాగా వీరి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు.

## సామాజిక మాధ్యమాల్లో గ్రూప్‌లకు అడ్మిన్లదే బాధ్యత

### -ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్

ముత్తారం, ప్రభాతవార్త:



వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాలకు సంబంధించిన గ్రూప్‌లకు అడ్మిన్లదే పూర్తి బాధ్యతని ముత్తారం ఎస్ఐ ఎన్. రవికుమార్ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా సామాజిక మాధ్యమాల్లో ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించ పరిచేలా, వారి ప్రతిష్టకు భంగం కలిగించేలా మెసేజ్‌లు పంపడం, షేర్ చేయడం లాంటివి తమ దృష్టికి వస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. ఎలాంటి గొడవలు, వ్యక్తిగత దూషణలకు తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ఆయా గ్రూప్‌ల అడ్మిన్లు తమ వాట్సప్ గ్రూప్‌లలో మెసేజ్ యాక్సెస్ కేవలం అడ్మిన్లకు మాత్రమే ఉండేలా చూసుకోవడం మంచిదని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో మేసేజ్‌లకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు తమ దృష్టికి వచ్చిన, సర్క్యూలేట్ అయిన గ్రూప్ అడ్మిన్లపై చర్యలుంటాయని హెచ్చరించారు.

## మల్లెపెల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఇంటి ఇంటి ప్రచారం

మంథని ప్రభాతవార్త;



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మల్లెపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి లక్కాకుల సత్యనారాయణ ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు చేరవుతున్నారు. గ్రామ అభివృద్ధి కి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నాడు. గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల వారు సత్యనారాయణ గెలుపు కోసం మద్దతుగా నిలిచారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకోవాలని మల్లేపల్లి గ్రామస్తులు నిర్ణయించుకున్నారు.

## ట్రాక్టర్ నడిపిన గోదావరిఖని ఎసిపి

### -మానేరు దాటి శాత్రాజుపల్లి సందర్శన

### -ప్రజలకు ఎన్నికల కోడ్‌పై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:

గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సోమవారం స్వయంగా ట్రాక్టర్ నడిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముత్తారం మండలంలో ఎసిపి సందర్శించారు. ముందుగా మండల కేంద్రంలో ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల మానేరు అవతల ఉన్న శాత్రాజుపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ క్రమంలో ఎసిపి మడత రమేష్ మానేరులో ట్రాక్టర్‌ను నడిపారు. అనంతరం గ్రామానికి చేరుకొని ప్రజలకు ఎన్నికల కోడ్‌పై అవగాహన కల్పించారు. గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఏర్పాట్లు, భద్రతపై పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.



## ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థులకు ఐసీటీ అండ్ ఇన్ఫోసిస్ సర్టిఫికెట్స్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :

ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఐసీటీ అండ్ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి "ఎంప్లాయబిలిటి ట్రైనింగ్" బీఎఫ్ఎస్ఐ కోర్స్ (బ్యాంకింగ్, ఫైనాన్స్, సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) "ప్రీమియర్ బ్యాంకర్"లో బీకాం విద్యార్థులు విజయం సాధించి ఐసీటీ అండ్ ఇన్ఫోసిస్‌కి సంబంధించిన సర్టిఫికెట్లను పొందారు. బీకాం ఫైనల్ ఇయర్‌కి చెందిన మొత్తం 65మంది విద్యార్థులు ఈ సర్టిఫికెట్లు పొందారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎల్. జితేందర్ విద్యార్థులకు తన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇందులో చాలామంది విద్యార్థులు ఎ+ గ్రేడ్ సాధించారని తెలియచేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

## జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎన్నికల్లో విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సోమవారం రోజున రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకోవాలని సూచించారు. చెక్ లిస్ట్కు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. సీటింగ్ అరెంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క "బ్యాలెట్ పత్రం" కూడా బయటకు వెళ్లకూడదన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చడం వరకు ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని, వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తారని, పోలింగ్ స్టేషన్లో జరిగే అన్ని కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయని పేర్కొన్నారు."ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు కె. రాము, పి. నరేష్, ఎంపీడీఓ చిరంజీవి , తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## రెచ్చగొట్టే మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు

ధర్మపురి,ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే మెసేజ్ లు ఫార్వర్డ్ చేస్తే గనుక వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ధర్మపురి ఎస్సై మహేష్ హెచ్చరించారు. వాట్సప్ గ్రూపుల్లో ద్వారా లేదా ఇతర సోషల్ మీడియాలో ఇతరులకు ఇబ్బంది కలిగి మెసేజ్ లు పోస్ట్ చేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా ప్లాట్ ఫాం లు పోలీస్ వారి పర్యవేక్షణలో ఉంటాయని,సోషల్ మీడియా వినియోగదారులు ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఎలాంటి అల్లర్లకు పాల్పడకూడదని సూచించారు.

## ఎంబిబిఎస్ సాధించిన శివానందకు రూ 10,000 అందించిన సూరజ్ శివ శంకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చేరిన విద్యార్థి శివానందకు జగిత్యాల పట్టణానికి చెందిన సూరజ్ శివ శంకర్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం అడవి గుట్టల మధ్య ఉన్న దస్నాపూర్ గ్రామంలోని ఆదివాసి వ్యవసాయం చేసుకుంటున్న రాజేశ్వర్ పూజ దంపతుల కుమార్తె శివానంద ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ ఇచ్చోడ గురుకులంలో ఇంటర్మీడియట్ చదివి ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంక్ సాధించి వికారాబాద్ పట్టణం లోని మహవీర్ మెడికల్ కళాశాల లో ఎస్ టి కేటగిరిలో ఉచితంగా సీటు పొందినది శివానంద మాట్లాడుతూ మా ఆదివాసి తెగకి గుర్తింపు తేవాలని కష్టపడి చదివి డాక్టర్ని అయ్యి ఏజెన్సీ ప్రాంతంలోని వాళ్లకు సేవ చేయాలని నా లక్ష్యం శివానంద మెడికల్ కళాశాలలో బుక్స్ కు హాస్టల్ ఫీసు చెల్లించాల్సిన అవసరం ఉన్నదని మిత్రుల ద్వారా తెలుసుకున్న బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత సూరజ్ శివశంకర్ ఇంద్రవెల్లి దస్నాపూర్ వెళ్లి శివానంద తల్లిదండ్రులను కలిసి వారితో వికారాబాద్ పట్టణంలోని మెడికల్ కళాశాలకు వెళ్లి శివానందకు తల్లిదండ్రుల సమక్షంలో పదివేల రూపాయలు అందించారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

-ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇంటర్మీడియట్ లో వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై అధ్యాపకులు ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ అన్నారు. సోమవారం స్థానిక ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధ్యాపకులు విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఇంటర్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను తీసుకొచ్చేందుకు చేపట్టవలసిన చర్యలను గురించి అధ్యాపకులకు సూచనలు అందించారు. దానిలో భాగంగా సైన్స్ విద్యార్థుల ప్రాక్టికల్స్ ను సకాలంలో పూర్తి చేయవలెను అని పేర్కొన్నారు. ఒకేషనల్ విద్యార్థులకు సంబంధించిన ఓజేటి కి పంపిస్తూ వారికి సంబంధించిన రికార్డులను నిర్వహించవలసిందిగా సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కంకణాల శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కఠిన చర్యలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మూడవ విడత ఈ నెల 17 వ తేదీన జరగనున్న దృష్ట్యా సోషల్ మీడియాలో గాని ఇతర మాధ్యమాల ద్వారా గాని ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయరాదని అలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణమోహన్ రెడ్డి హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అభ్యర్థులు ఇబ్బందులు కలగకుండా ప్రచార నిర్వహించుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

రుద్రంగి ప్రభాత వార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల్లో నేపథ్యంలో రుద్రంగి మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మద్యాన్నిఫ్లయింగ్ స్కాడ్ అధికారులు సోమవారం పట్టుకొని సీజ్ చేశారు. రుద్రంగి మండల కేంద్రంలో బస్ స్టాండ్ ఆవరణలో గ్రామానికి చెందిన వ్యక్తి ఎలాంటిఅనుమతులు లేకుండా 4 వేల విలువ గల మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని ఎఎస్ఐ గంగారాజు ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరిగిందని ఫ్లయింగ్ స్కాడ్ అధికారిమనోహర్ తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

శాంతియుత వాతావరణంలో నిబంధనలకు లోబడి ప్రచారం నిర్వహించుకోవాలని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలిసి కవాత్ నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళికి



విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. కవాతులో సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి, స్థానిక ఎస్సై అనిల్ కుమార్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చికెన్ ముక్క గొంతులో ఇరుక్కొని ఆటో డ్రైవర్ మృతి

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 8,ప్రభాతవార్త



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పాటి సురేందర్ చికెన్ ముక్క గొంతులో ఇరుక్కొని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పాటి సురేందర్ (42) ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఆదివారం కావడంతో ఇంట్లో చికెన్ తెచ్చుకున్నారు. రాత్రి చికెన్ తింటుండగా ముక్క గొంతులో ఇరుక్కు పోయింది. దమ్ము తీసుకోలేక మృతి చెందాడు. మృతుడికి భార్య కవిత కూతుర్లు రుచిత, శిరీష వున్నారు.

## మానేరు వాగులో దూకి వ్యక్తి ఆత్మహత్య




తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మానేరు వంతెన పై నుండి వాగులో దూకి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మానేరు వంతెన పై ద్విచక్ర వాహనాన్ని నిలిపి వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేటితో మొదటి విడత ప్రచారానికి ముగింపు

- ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎత్తుగడలు
- క్వాటర్... నోటు... పంపిణీకి ముమ్మర ప్రయత్నాలు
- నేడు సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగింపు

చొప్పదండి ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నిర్వహిస్తున్న సర్పంచ్ మొదటి విడత ఎన్నికల ప్రచార హోరు నేటితో ముగిసింది సాయంత్రం ఐదు గంటలకు ఈ ప్రచారం ముగింపు పడడంతో పోటీ దారిలో ఉన్న అభ్యర్థులు ఏం చేయాలని తలంపుతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎత్తుగడలకు ముందుకు వెళుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం ఇన్ని రోజులు ప్రచార హోరుతో ఇంటింటికి తిరిగి ఓటేయమని ప్రాధేయపడిన వారు ఈ రెండు రోజుల్లో రాత్రి వేళల్లో క్వార్టర్లు నోట్లు పంచాలనే తలంపుతో ఉన్నట్లు అత్యంత విశ్వాసనీయ సమాచారం చొప్పదండి మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో దేశాయిపేట పెద్ద కురవపల్లి గ్రామపంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు దేశాయిపేటలో సర్పంచ్ తో పాటు అన్ని వార్డులలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో దేశాయిపేటలో ఎన్నికలు లేవు 14 గ్రామాలలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుంది 14 గ్రామాలలో 64 మంది అభ్యర్థులు సర్పంచ్ బరిలో ఉండి ఎవరి ప్రయత్నాలను వారు ముమ్మరం చేస్తున్నారు తనే గెలుస్తానని దీమాను



వ్యక్తం చేస్తూ ఓటర్లను ప్రసన్న చేసుకుంటున్నారు మండలంలో మొత్తం 154 వార్డులు ఉండగా వాటిలో 53 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి 101 వార్డులలో 247 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచార హోరు ముగింపు కావడంతో ఈరోజు రాత్రి బుధవారం రాత్రి తమ పంపకాలను చేపట్టాలని ఉన్నట్లు తెలుస్తోంది పోలీసు శాఖ ఎన్నికల కమిషన్ గట్టిందిగా ఏర్పాటు చేసి చట్ట వ్యతిరేకంగా పనిచేస్తే చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞులు కోరుతున్నారు ఈనెల 11న ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలను చేపట్టారు

# పంచాయతీ ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పంచాయతీ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెండవ విడత పోలింగ్ జరిగే ధర్మారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల సంబంధించి డిసెంబర్ 9న పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిడివో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రజలు తీసుకుని రావాలని, రెండ విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 9న తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పంపిణీ నిబంధన ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవోలు, ఎంపిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలు విస్తృతంగా అందించాలి

- ఇమ్యూనైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి
- సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు
- జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్ష

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 08, ప్రభాతవార్త:



ప్రభుత్వ వైద్య సేవలు విస్తృతంగా అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంచార్జి కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలలో పోషక లోపాలను, అనేమియా నివారణ తొలగించే దిశగా ఐరన్ మందులు, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ, ప్రసవాలు అధికంగా జరిగే విధంగా వైద్య సిబ్బంది ప్రణాళికాబద్ధంగా పని చేయాలని తెలిపారు. ఇమ్యూనైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని, 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే చికిత్స అందించి నయం చేయవచ్చని, టీబీ విస్మరిస్తే మరొకరికి సోకే ప్రమాదం ఉందని , టీబీ లక్షణాలు గల వారిని గుర్తించేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు సంయుక్తంగా ప్రత్యేక కార్యాచరణగా పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి అవసరమైన వారికి చికిత్స అందించాలని, క్యాన్సర్ పరీక్షలు చేసి తదుపరి చికిత్స అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి రజిత, జీ జీహెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఇంచార్జి డీసీ హెచ్ ఎస్ రవీందర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిపోలో 12 గంటల డ్యూటీలపై

# డ్రైవర్ల ఆగ్రహం

## వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించాలంటూ డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని ఆర్టీసీ డిపోలో సూపర్ లగ్జరీ బస్సుల డ్రైవర్లకు ఉన్న 8 గంటల డ్యూటీలను ఏకపక్షంగా 12 గంటలకు పెంచడంతో డ్రైవర్లు సోమవారం తీవ్రంగా వ్యతిరేకించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, ట్రయల్ బస్ సర్వే చేయకుండానే, యూనియన్లతో చర్చించకుండానే ఈ నిర్ణయం తీసుకోవడం తమ హక్కుల ఉల్లంఘన అని డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవర్లు మాట్లాడుతూ!!"సర్వీస్ సమయాలు, మధ్య స్టేజీలు, చేరుకునే సమయాలపై సమగ్ర పరిశీలన చేయకుండానే డ్యూటీలను మార్చడం సరైంది కాదు. ప్రతిరోజూ గోదావరిఖని నుంచి హైదరాబాద్ వరకు వెళ్ళి రావాలని చెప్పడం అనేది శారీరకంగా కష్టమే కాదు, రోడ్లపై ప్రమాదాలకు దారితీసే ప్రమాదకర నిర్ణయం" అన్నారు. వెల్ఫేర్ కమిటీ సభ్యులకు కూడా సమాచారం లేకుండా, డ్యూటీకి వచ్చిన తర్వాతే "ఇప్పటినుంచి 12 గంటలు పని చేయాలి" అని చెప్పడం మా మీద ఒత్తిడి తీసుకురావడమేనని వారు పేర్కొన్నారు. "విశ్రాంతి లేకుండా ఇలాంటి దీర్ఘకాలిక డ్యూటీలు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతాయి. డ్రైవర్ల ఆరోగ్యాన్ని, ప్రయాణికుల భద్రతను పక్కన పెట్టి కిలోమీటర్లు పెంచడంపై మేము తీవ్రంగా నిరసిస్తున్నాము" అని డ్రైవర్లు స్పష్టం చేశారు. ఈ సమస్యను ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, ఉన్నతాధికారులు తక్షణమే పరిశీలించి డ్రైవర్లకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## ఎన్నికల్లో విధులను

# సమర్థవంతంగా నిర్వహించాలి

## లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సోమవారం రోజున సారంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకోవాలని సూచించారు. చెక్ లిస్ట్కు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. సీటింగ్ అరెంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క "బ్యాలెట్ పత్రం" కూడా బయటకు వెళ్లకూడదన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్కు చేర్చడం వరకు ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని, వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తారని, పోలింగ్ స్టేషన్లో జరిగే అన్ని కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయని పేర్కొన్నారు."ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి రవి కుమార్, ఎంపీడీఓ సలీం మరియు తదితరులు పాల్గొన్నారు.